జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

రంగారెడ్డి | బుధవారం 14 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 245 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## అపూర్వం.. అనూహ్యం.. అద్భుతం..

# వాయుసేనకు వందనం

- మరోసారి తెగించొద్దని పాకిస్తాన్‌కు లక్ష్మణరేఖ గీసి వచ్చారు
- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పోరాటపటిమను శ్లాఘించిన ప్రధాని మోదీ
- దాయాది నడిబోడ్డున బాంబులు పేల్చారు
- మీ మెరుపువేగం, కచ్చితత్వం శత్రువులను నిశ్చేష్టులను చేసింది
- భారతీయులంతా మీ పోరాటానికి ఉప్పొంగిపోయారు..
- ఇది ఎన్నటికీ తీర్చుకోలేని రుణం
- పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో వాయుసేన జవాన్లనుద్దేశించి ప్రసంగం

*ఇది నవయుగ భారతం. దేశం శాంతినే కోరుకుంటుంది. కానీ శాంతిమయ మానవత్వంపై దాడి చేస్తే ఊరుకోం. అవసరమైనప్పుడు సమరమూ చేస్తాం. యుద్ధక్షేత్రంలో శత్రువును ఎలా అణగదొక్కాలో భారత్‌కు బాగా తెలుసు. వాయుసేన వేగం, సత్తా చూసి పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు గడిపింది. సమరంలో నేరుగా పోరాడే దమ్ములేక వైమానిక స్థావరంలో పౌరవిమానాలను ముందు నిలిపి పాక్ వక్రబుద్ధిని ప్రదర్శించింది. అయినా వాయుసేన కచ్చితత్వంతో పాక్ సాయుధ సంపత్తి, వైమానిక స్థావరాలనే గురిచూసి కొట్టింది.*

3లో



## మురళీ నాయక్ త్యాగానికి దేశం రుణపడి ఉంది

### జవాన్ కుటుంబానికి మాజీ సీఎం జగన్ పరామర్శ

### వైఎస్సార్‌సీపీ తరపున రూ.25 లక్షల ఆర్థికసాయం

**గోరంట్ల**

వీర జవాన్ మురళీ నాయక్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలని వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కొనియాడారు. మంగళవారం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గోరంట్ల మండలం కల్లితండాలో పర్యటించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా జమ్ముకశ్మీర్‌లో శత్రుమూకలను తుదముట్టిస్తూ వీరమరణం పొందిన జవాన్ ముడావత్ మురళీ నాయక్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మురళి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. జవాన్ కుటుంబానికి వైయస్‌ఆర్‌సీపీ తరపున రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. చీవీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలి - మిగతా 3లో

## ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలతో వెళ్తున్నా..

- నూతన సీజేఐ జస్టిస్ గవాయ్ పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది
- సుప్రీంకోర్టు విలువలు, ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తారు: చీఫ్ జస్టిస్ ఖన్నా
- ఘనంగా వీడ్కోలు

## రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలి

- ఈ ఏడాది రూ.1.34 లక్ష కోట్ల ఆదాయం లక్ష్యంగా పని చేయాలి
- అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు
- ఆదాయార్జన శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని... అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీఎత్తున పెరిగేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖల వారీ పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే - మిగతా 3లో




### బంగ్లాలో అవామీలీగ్ పార్టీ నిషేధంపై

## భారత్ ఆందోళన

వివరాలు 2లో..

## పెద్దిరెడ్డి కుటుంబంపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశాలు

- వారి నుంచి అటవీ భూములను రక్షించని అధికారులపై కూడా చర్యలు
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి**

వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం చిత్తూరు జిల్లాలో అటవీ, ప్రభుత్వ, బుగ్గ మఠం భూములను ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ ఇచ్చిన నివేదిక మేరకు పెద్దిరెడ్డి కుటుంబంపై క్రిమినల్ కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ - మిగతా 3లో

# అపూర్వం.. అనూహ్యం.. అద్భుతం..

# వాయుసేనకు వందనం

**న్యూఢిల్లీ:** దుష్టదేశ గగనతలాన్ని చీల్చుకుంటూ దూసుకెళ్లి ముష్కర మిన్నాగుల పుట్టలను నేలమట్టంచేస్తూ, దాయాదిదేశం యుద్ధం ఆపాలని కాళ్లబేరానికి వచ్చే స్థాయిలో శత్రువుల వైమానిక స్థావరాలను తుత్తునియలు చేసి తిరుగులేని ధైర్యసాహసాలను ప్రదర్శించిన భారత వాయుసేనను ప్రధాని మోదీ పొగడ్తల్లో ముంచెత్తారు. పాక్ సరిహద్దుకు కేవలం 100 కిలోమీటర్ల దూరంలోని పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరానికి స్వయంగా వెళ్లి అక్కడి వాయుసేన బలగాలపై ప్రధాని ప్రశంసల జల్లు కురిపించారు. వారి అసమాన పోరాట పటిమను భుజం తట్టి ప్రోత్సహించి పొగిడారు.తర్వాత అక్కడి ఎయిర్‌ఫోర్స్ జవాన్లనుద్దేశించి దాదాపు అరగంటపాటు ప్రసంగించారు. మరోసారి తెగించేందుకు దుస్సాహసం చేయొద్దని సరిహద్దు వెంట భారతవాయుసేన బలగాలు లక్ష్మణరేఖ గీశాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆదంపూర్ వైమానిక స్థావరంలోని భారత అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థ అయిన సుదర్శన చక్ర(ఎస్%-%400) మిస్సైల్ లాంఛర్లను ముక్కలుచెక్కలు చేశామని పాక్ పలికిన ప్రగల్భాలన్నీ ఉత్తమాటలని నిరూపిస్తూ మోదీ మంగళవారం ఆ ఎయిర్‌డిఫెన్స్ సిస్టమ్ ఎదుటే నిలబడి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై జాతినుద్దేశించి ప్రసంగించిన మరుసటి రోజే మోదీ ఎయిర్‌ఫోర్స్‌నుద్దేశిస్తూ మాట్లాడటం గమనార్హం. త్రిశూలం చిహ్నంతో ఉన్న ఎయిర్ కమాండ్ క్యాప్ ధరించి భారత్ మాతా కీ జై అంటూ ప్రధాని ప్రసంగం ప్రారంభించారు.

### అనుపమాన పరాక్రమం

"పాక్ గడ్డపై మీరు చేసిన యుద్ధం అనుపమానం. అపూర్వం. అసాధారణం. అద్భుతం. పాకిస్తాన్ నడిబొడ్డున బాంబులు పేల్చారు. కేవలం 20%-%25 నిమిషాల్లో లక్ష్యాలను నేలమట్టంచేశారు. మీ మెరుపువేగం, కచ్చితత్వం శత్రువులను నిశ్చేష్టులను చేసింది. చూసుకునేలోపే ఛాతీని చీల్చేశాం. మీ పోరాటంతో ప్రతి ఒక్క భారతీయుడు గౌరవంతో ఉప్పొంగిపోయాడు. మేం మీకు రుణపడిపోయాం. ఇది ఎన్నటికీ తీర్చుకోలేని రుణం. ఊహకందనంతటి శక్తియుక్తుల్ని ప్రదర్శించి దేశానికి విజయం చేకూర్చిన మీ నుంచి ఆశీస్సులు తీసుకోవడానికే నేను వచ్చా.ఆపరేషన్ సిందూర్ ధాటికి ఇక లక్ష్మణరేఖ దాటొద్దని పాకిస్తాన్‌కు బాగా అర్థమైంది. తరచూ అణుబాంబులతో బెదిరించాలని చూస్తున్న దాయాదికి మన బలగాలు భారత్ మాతాకీ జై నినాదంలోని అపారశక్తిని బయటకు తీసి చూపారు. భారత్ మాతాకీ జై అనేది కేవలం నినాదం కాదు. దేశం కోసం తమ ప్రాణాలనైనా పణంగా పెడతామని బలగాలు చేసిన ప్రతిజ్ఞ. మన డ్రోన్లు, క్షిపణుల మోత పాక్ గడ్డపై ప్రతిధ్వనించిన ప్రతిసారీ పాకిస్తాన్ సైనికుల చెవుల్లో భారత్ మాతాకీ జై అనే నినాదమే మార్మోగింది. వాయుసేన శౌర్యం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మన సైనిక, వాయు, నావికా దళాలకు నా సెల్యూట్" అంటూ మోదీ సెల్యూట్ చేశారు.

### కన్నేస్తే కనుమరుగు ఖాయం

"భారత గడ్డపై కన్నేస్తే తాము కనుమరుగు అవడం ఖాయమని ఉగ్రపోషకులకు ఆపరేషన్ సిందూర్ తర్వాత బాగా గుర్తుంటుంది. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూరం నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. శత్రువులు ఈ ఎయిర్‌ఫోర్స్‌ను నాశనంచేద్దామని కంకణం కట్టుకుని ఎడాపెడా దాడులు చేశారు. వాళ్ల ప్రయత్నాలను మీరు సులభంగా వమ్ముచేశారు. మన వైమానిక స్థావరాలు, రక్షణ మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వాళ్ల 9 కీలక ఉగ్రస్థావరాలను సమాధులుగా మార్చేశాం. 100 మందికిపైగా ముష్కరులను మట్టుపెట్టాం. పాక్‌కు చెందిన ఎనిమిది సైనిక స్థావరాలను నాశనం చేశాం. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారత్ గీసిన లక్ష్మణరేఖ ఇప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.

### ధర్మ సంస్థాపనకు యుద్ధం

"ధర్మ సంస్థాపనే లక్ష్యంగా శత్రు సంహారం కోసం ఆయుధం చేతబట్టి యుద్ధంచేయడం భారతీయుల సంప్రదాయం. మన అక్కచెల్లెళ్ల, కుమార్తెల పసుపు కుంకుమలు, సిందూరాన్ని తుచ్ఛమైన ముష్కరులు తుడిచేయగానే మనం వాళ్ల నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశాం. కనీసం పారిపోయే అవకాశం కూడా ఇవ్వలేదు. పహల్గాంలో వాళ్లు దొంగదెబ్బ తీస్తే మనం మాత్రం నేరుగా వెళ్లి, ఎదురునిలిచి పోరాడాం. పాకిస్తాన్ సైన్యం చంకనెక్కి భద్రంగా ఉండొచ్చని ఇన్నాళ్లు ఉగ్రవాదులు భావించారు. కానీ మన బలగాలు ఇక పాక్‌లో ఉగ్రవాదానికి సురక్షిత స్థలమంటూ ఏదీ లేదని నిరూపించాయి.

సూర్యోదయం వేళ మీ సుందర దర్శనం చేసుకునేందుకే నేను ఇక్కడికొచ్చా. మీరు ఈ తరానికే కాదు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాతలు. మరోసారి సాహసిస్తే నాశనం, వినాశనం అని శత్రువులకు సందేశం ఇచ్చారు. భారత్ మాతాకీ జై అన్నప్పుడల్లా భయంతో శత్రువుల గుండెలు జారిపోయాయి. పరాక్రమవంతుల అడుగులతో నేల కూడా పులకిస్తుంది. అంతటి ధైర్యవంతులను నేరుగా చూడటంతో జన్మ ధన్యమవుతుంది. ఆ భాగ్యం కోసమే నేను ఇక్కడికొచ్చా. వీరుల నేలపై నిలబడి ఇప్పుడు నేను ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ, బీఎస్ఎఫ్‌లోని యోధులకు సలామ్ చేస్తున్నా. మీ వీరత్వంతో ఆపరేషన్ సిందూర్ నినాదం నేల నలుచెరుగులా ప్రతిధ్వనిస్తోంది" అంటూ బలగాలను మోదీ పొగిడారు.

### త్రికరణ శుద్ధితో..

"ఇప్పుడు భారత్ మూడే సూత్రాలతో ముందుకెళ్తోంది. ఒకటి.. ఉగ్రదాడి జరిగితే మనదైన శైలిలో సమయం చూసి దీటుగా బదులిస్తాం. రెండు.. అణుబాంబులకు భయపడేదే లేదు. మూడు.. ఉగ్రవాదాన్ని పెంచిపోషించే వాళ్లను, ఉగ్రవాదాన్ని జాతీయవాదంగా మార్చేసిన ప్రభుత్వాలను ఇకపై భారత్ వేర్వేరుగా చూడబోదు" అని మోదీ స్పష్టంచేశారు. ఆదంపూర్ ఎయిర్‌బేస్ అనేది దేశంలోని రెండో అతిపెద్ద వైమానిక స్థావరం. ఇక్కడ అత్యంత అధునాతన రఫేల్, మిగ్%-%29 యుద్ధవిమానాల స్క్వాడ్రన్ దళాలు ఉంటాయి. 1965, 1971 యుద్ధాల్లోనూ ఆదంపూర్ వైమానిక స్థావరం అత్యంత కీలకపాత్ర పోషించింది.

### మానవ యుక్తి.. మెషీన్ శక్తి

"వాయుసేన ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణుల వేగం, సత్తా చూసి పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు గడిపింది. సమరంలో నేరుగా పోరాడే దమ్ములేక వైమానికస్థావరంలో పౌరవిమానాలను ముందు నిలిపి పాక్ తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. అయినాసరే మన వాయుసేన అత్యంత కచ్చితత్వంతో పాక్ సాయుధ సంపత్తి, వైమానిక స్థావరాలనే గురిచూసి కొట్టింది. అమాయక పౌరులకు ఏ హానీ తలపెట్టలేదు. ఒక్క పౌరవిమానాన్నీ మీరు ధ్వంసంచేయలేదు. ఈ విషయంలో నేను నిజంగా గర్వపడుతున్నా. దాడుల్లో మీరు శత్రు స్థావరాలు, ఉగ్రశిబిరాలనే కాదు మరోసారి దుస్సాహసం చేయాలనే దుర్బుద్ధినీ దెబ్బతీశారు.

గగనతల, భూతల యుద్ధ వ్యవస్థల మధ్య అద్భుతమైన సమన్వయం సాధించారు. మానవ యుక్తిని మెషీన్ శక్తిని చక్కగా మేళవించారు. మీరు భారత్ మాతా కీ జై అన్న ప్రతిసారీ శత్రువుల వెన్నులో వణుకుపుట్టింది. మీ సారథ్యంలో దేశీయ తయారీ ఆకాశ్ మిస్సైళ్లు, అధునాతన సుదర్శన చక్ర(ఎస్%-%400) వ్యవస్థలు శత్రు దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా మీరు దేశ ఆత్మవిశ్వాసం, సమైక్యత, ప్రతిష్టను నూతన శిఖరాలపై నిలిపారు. అణుబూచికి ఏమాత్రం భారత బలగాలు బెదరవని నిరూపించారు. మన శక్తియుక్తుల ముందు పాకిస్తాన్ అన్ని డ్రోన్లు, యూఏవీలు, క్షిపణులన్నీ దిగదుడుపే. నమ్మశక్యంకాని రీతిలో రణతంత్రం ప్రదర్శించారు. గత దశాబ్దకాలంలో అత్యంత అధునాతన సమర సాంకేతికతలన్నింటినీ మన బలగాలు అందిపుచ్చుకున్నాయి. టెక్నాలజీ వాడకంలో, యుద్ధం వచ్చినప్పుడు ఎలా వినియోగించుకోవాలో మీకు బాగా తెలుసు. రియల్ గేమ్‌లో మీరు అదరగొట్టారు. మీరు ఆయుధాలతో మాత్రమే యుద్ధం చేయలేదు. భారత్ ఇప్పుడు డ్రోన్లు, డేటా, టెక్నాలజీ సహిత రణాల్లో రాటుదేలింది. మీరు దమ్ము చూపించి శత్రువులను దుమ్ములో కలిపేశారు" అని మోదీ అన్నారు. మహారాణా ప్రతాప్ అశ్వమైన చేతక్ చూపిన తెగువ, సాహసం ఇప్పుడు మన ఆధునిక యుద్ధవిమానాలకు పాటవానికి సరిగ్గా సరిపోతుంది అంటూ నాటి వచనాలను మోదీ గుర్తుచేశారు. "కదలికల్లో నైపుణ్యం కనబరిచాయి. మెరుపువేగంతో దూకుడు చూపాయి. శత్రుసైన్యం మధ్యల్లోంచే శ్రస్త్రాలు సంధించాయి" అని మోదీ ఆ వచనాలను వల్లెవేశారు.

### శాంతంగా ఉంటాం.. సమరమూ చేస్తాం

"ఇది నవయుగ భారతం. దేశం శాంతినే కోరుకుంటుంది. శాంతంగా ఉంటాం. శాంతిమయ మానవత్వంపై దాడి చేస్తే ఊరుకోం. యుద్ధ క్షేత్రంలో శత్రువును ఎలా అణగదొక్కాలో భారత్‌కు బాగా తెలుసు. శాంతంగా ఉంటాం. అవసరమైనప్పుడు సమరమూ చేస్తాం. ఆపరేషన్ సిందూర్ అంటే పోరాటానికి పెట్టుకున్న పేరు కాదు. భారత విధాననిర్ణయ పతాక. దృఢ సంకల్పానికి, శక్తిసామర్థ్యాలకు ప్రతీక. శాంతిమయ జీవనం సాగించాలని ప్రపంచానికి బోధించిన బుద్ధుని నేల మాత్రమేకాదు శత్రువులను చీల్చి చెండాడిన గురు గోవింద్ సింగ్ లాంటి వీరపరాక్రముల పవిత్రభూమి" అని అన్నారు.

# ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలతో వెళ్తున్నా..

**న్యూఢిల్లీ:** న్యాయ వ్యవస్థలో సుదీర్ఘకాలం పనిచేసి ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు సొంతం చేసుకున్నానని జస్టిస్ సంజీవ్ ఖన్నా సంతోషం వ్యక్తంచేశారు. జీవితాంతం ఈ జ్ఞాపకాలు తనకు తోడుగా ఉంటాయని చెప్పారు. తన సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియడంతో మంగళవారం ఆయనకు లాంఛనంగా వీడ్కోలు పలికారు. సుప్రీంకోర్టులో నిర్వహించిన సెర్మోనియల్ బెంచ్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సంజయ్ కుమార్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ లాయర్ కపిల్ సిబల్ తదితరులు పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థకు జస్టిస్ సంజీవ్ ఖన్నా అందించిన సేవలను వక్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రసంగించారు. నూతన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు విలువలు, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలను ఆయన చక్కగా పరిరక్షిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. తనకు ఇన్నాళ్లూ అతిపెద్ద మద్దతుదారుడిగా నిలిచారని కొనియాడారు. జస్టిస్ గవాయ్ నాయకత్వాన్ని ఎంతగానో విశ్వసిస్తున్నానని, రాజ్యాంగ విలువల పట్ల ఆయన అంకితభావం తిరుగులేనిదని వెల్లడించారు. తాము దాదాపు ఒకేసారి న్యాయమూర్తులుగా పదోన్నతి పొందామని, కొలీజియంలో కలిసి పనిచేశామని చెప్పారు. తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ అద్భుతమైన సేవలు అందిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.



### ఖన్నాతో కలిసి పనిచేయడం గొప్ప గౌరవం

సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా అందించిన సేవలను జస్టిస్ బి.ఆర్.గవాయ్ కొనియాడారు. ఇది వీడ్కోలు కాదని, ఒక మార్పు మాత్రమేనని చెప్పారు. జస్టిస్ ఖన్నా వృత్తి జీవితం ఈరోజుతో ఆగిపోవడం లేదని, మరొకదానికి ఇది ఆరంభమని వివరించారు. జస్టిస్ ఖన్నా ఆలోచల్లో స్పష్టత, నైతికత, ప్రాథమిక హక్కుల పరిరక్షణ పట్ల అంకితభావం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఆయన ఇచ్చిన తీర్పులన్నీ రాజ్యాంగ విలువలతో కూడి ఉన్నాయని చెప్పారు. జస్టిస్ ఖన్నాతో ఇన్నాళ్లూ కలిసి పనిచేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. జస్టిస్ ఖన్నా తమకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు. అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి మాట్లాడుతూ... జస్టిస్ ఖన్నా న్యాయస్థానాల విలువ, గౌరవం ఎన్నోరెట్లు పెంచారని ప్రశంసించారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం జస్టిస్ ఖన్నా సేవలను గుర్తుచేసుకున్నారు. కపిల్ సిబల్ మాట్లాడుతూ... ఈ వారం దేశంలో ఇద్దరు గొప్ప వ్యక్తులు పదవీ విరమణ చేశారని చెప్పారు. క్రికెటర్ విరాట్ కోహ్లీతోపాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా రిటైర్ అవుతున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్(ఎస్సీబీఏ) ఆధ్వర్యంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాకు మంగళవారం వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కపిల్ సిబల్ ప్రసంగించారు. రెండు దశాబ్దాలపాటు న్యాయమూర్తిగా సేవలందించిన జస్టిస్ ఖన్నా న్యాయం పట్ల తిరుగులేని అంకితభావం కనబర్చారని చెప్పారు.

## బంగ్లాలో అవామీలీగ్ పార్టీ నిషేధంపై భారత్ ఆందోళన

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ పార్టీని నిషేధించడంపై భారత్ ఆందోళన తెలిపింది. ప్రజాస్వామ్య స్వేచ్ఛను బలహీన పరిచే ఇబ్బందికర పరిణామంగా దీనిని పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారంనాడిక్కడ మీడియాతో జరిపిన సమావేశంలో మాట్లాడుతూ, సరైన ప్రక్రియను పాటించకుండా అవామీ లీగ్‌పై నిషేధం విధించడం ఆందోళన కలిగించే పరిణామమని చెప్పారు. ప్రజాస్వామ్య హక్కులను, రాజకీయ పార్టీలకున్న అవకాశాన్ని కుదించడం సహజంగానే ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు ఆందోళన కలిగించే విషయమని అన్నారు. బంగ్లాదేశ్‌లో సాధ్యమైనంత త్వరగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేందుకు భారత్ మద్దతిస్తుందని చెప్పారు. సవరించిన ఉగ్రవాద చట్టం కింద.. బంగ్లాదేశ్‌లోని సుదీర్ఘ చరిత్ర ఉన్న రాజకీయ పార్టీ అవామీ లీగ్. 1971లో దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఆ పార్టీ సారథ్యం వహించింది. సవరించిన ఉగ్రవాద చట్టం కింద గత సోమవారంనాడు ఈ పార్టీని అధికారికంగా నిషేధించారు. మహమ్మద్ యూనిస్ సారథ్యంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్, దాని అనుబంధ సంస్థలపై నిషేధం వేటు వేసింది. గతేడాది షేక్ హసీనాను పదవీచ్యుతురాలిని చేయడానికి కారణమైన సామూహిక నిరసనలపై తీవ్ర అణిచివేతకు హసీనా పాల్పడ్డారన్నది ఆమె మీదున్న ప్రధాన ఆరోపణ. ఈ అణిచివేతకు సంబంధించి బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ-బీజీ) తీర్పు ఇచ్చేంత వరకూ హసీనా పార్టీపై ఉన్న నిషేధం అమల్లో ఉంటుందని మహమ్మద్ యూనిస్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది.

## పహల్గాం సుత్రాధారి హతం...

**శ్రీనగర్ :** భారత భద్రతా దళాలు ఆపరేషన్ కెల్లర్ ను ప్రారంభించాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రాక్సీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ చీఫ్ షాహిద్ కుట్టాయ్, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు సమాచారం. 'ఆపరేషన్ కెల్లర్' లో మరో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారు.షాహిద్ కుట్టే 2024లో బీజేపీ సర్పంచ్ హత్య, డానిష్ రిసార్ట్‌పై దాడి , యు కుల్గామ్‌లో టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది హత్య వంటి ఘటనల్లో పాల్గొన్నాడు. చనిపోయిన మరో ఉగ్రవాదిని అద్నాన్ షఫీగా గుర్తించారు. అతను ుఖీఈ , ఒమ యొక్క టాప్ కమాండర్, షోపియాన్‌లోని వందమా నివాసి. హారిస్ నజీర్ మరోటెర్రరిస్టు హతమయ్యాడు. పుల్వామాకు చెందిన ఈ ఉగ్రవాది కూడా ుఖీఈ/ఒమతో సంబంధం కలిగి ఉన్నాడు. రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు షోకల్ కెల్లర్‌లో ఉగ్రవాదుల ఉనికిపై ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఉదయం షోపియాన్‌లో ఉగ్రవాదుల కదలికలు గుర్తించిన భారత బలగాలు అప్రమత్తమయ్యాయి. షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఒకరు అని తేలింది. షోపియాన్‌లోని కెల్లర్ అడవి ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. దాంతో అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు జరపగా కొందరు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో ఇంకా దళాలు ఉగ్రవాదుల వేట చేపట్టాయి. ఆ ప్రాంతంలో ఏమైనా బాంబులు అమర్చరా అని తనిఖీలు చేపట్టారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారత ఆర్మీ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని చర్యలు చేపట్టింది. అనుమానస్పదంగా కనిపించిన వారిని సైతం వివరాలు ఆరా తీసి, తనిఖీలు కొనసాగిస్తు?న్నారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పోస్టర్లను భద్రతా సంస్థలు ఏర్పాటు చేశాయి. షోపియాన్‌లోని వివిధ ప్రాంతాలలో కనిపించిన ఈ పోస్టర్లు 2019లో పుల్వామా తరువాత కాశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 20 లక్షల బహుమతిని ఇస్తామని ప్రకటించారు. ఉగ్రవాదుల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఏ భయం లేకుండా తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు హామీ ఇచ్చారు. ఉగ్రవాదులందర్నీ తుడిచి పెట్టేలా ఆపరేషన్ కెల్లర్ నిర్వహిస్తున్నారు.

## భారత్ వెనక్కి తగ్గదు...

## మారణహోమం చేసి తీరతాం

**శ్రీనగర్ :** పరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన భారత క్షిపణుల ఖచ్చితత్వం , సామర్థ్యం కారణంగా భారతదేశం పాకిస్తాన్ సైన్యాన్ని వారి స్వంత గడ్డపై దుమ్ము దులిపిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. పాకిస్తాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులు ఇచ్చిందన్నారు. ప్రధానమంత్రి మోదీ హఠాత్తుగా అదంపూర్ ఎయిస్ బేస్‌కు వెళ్లారు. తాము ఉదంపూర్ ఎయిర్ బేస్ ను ధ్వంసం చేశామని పాకిస్తాన్ ప్రకటించుకుంది. అక్కడ ఉన్న ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ూ 400 ను ధ్వంసం చేశామని చెప్పుకుంది. కానీ అవి చెక్కు చెదరలేదని మోదీ పర్యటనతో తేలిపోయింది. రక్షణ శాఖకు చెందిన విమానం ఎయిర్ బేస్ లో ల్యాండ్ అయిది. అలాగే మోదీ ప్రసంగించేటప్పుడు బ్యాక్ గ్రౌండ్ లో ఎస్ 400 కనిపించింది. ఇదంతా వ్యూహాత్మకంగా చేశారని ..పాక్ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టడానికి ఇలా ప్లాన్ చేశారని భావిస్తున్నారు. మరో వైపు ఉదం పూర్ తో సైనికులతో మోదీ సరదాకా గడిపారు. ప్రసంగం?ల భారత సాయుధ దళాలను ప్రశంసిస్తూ "మీరు వారిపై నేరుగా దాడి చేశారు. మీరు ప్రధాన ఉగ్రవాద స్థావరాలను నాశనం చేశారు. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు తుడిచిపెట్టేశారు. వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు" అని ప్రశంసించారు. పాకిస్తాన్ డ్రోన్‌లు, జంఎలు, విమానాలు, మిస్సైళ్లను భారతదేశ శక్తివంతమైన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విఫలమయ్యాయని మోదీ హైలైట్ చేశారు. అదంపూర్ ఎయిర్ బేస్‌తో సహా ఇతర ఎయిర్ బేస్‌లపై పాకి స్తాన్ బహుసార్లు దాడి చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఈ దాడులు చేయలేకపోయారని గుర్తు చేశారు. దేశంలోని అన్ని ఎయిర్ బేస్‌ల నాయకత్వానికి మరియు ప్రతి ఎయిర్ వారియర్‌కు హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. "మీ శౌర్య కథలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. భారత సైన్యం, వైమానిక దళం మరియు నావికా దళ సైనికులకు నా సెల్యూట్" అని మోదీ అన్నారు. భారత సైనికులు "భారత్ మాతా కీ జై" అనే నినాదాన్ని యుద్ధభూమిలో , మిషన్‌లలో గట్టిగా పలికినప్పుడు, శత్రువుల గుండెలు కంపించాయని మోదీ అన్నారు. భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదన్నారు. ఇది ప్రతి సైనికుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసే ప్రతిజ్ఞ అని తెలిపారు. మేము ఇంట్లోకి చొచ్చుకొని మారణ హోమం చేస్తాము, శత్రువుకు తప్పించుకునే ఒక్క అవకాశం కూడా ఇవ్వము అని మోదీ గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఆధారపడిన పాకిస్తాన్ సైన్యాన్ని భారత సైన్యం, వైమానిక దళం , నావికా దళం ఓడించాయని మోదీ సంతృప్తి వ్యక్తం చేసారు. "మా డ్రోన్‌లు శత్రు కోట గోడలను ధ్వంసం చేసినప్పుడు, మా మిస్సైళ్లు ఝుంకార శబ్దంతో లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు, శత్రువు 'భారత్ మాతా కీ జై' శబ్దాన్ని వింటాడు. మేము రాత్రిపూట కూడా సూర్యుడిని వెలిగించినప్పుడు, శత్రువు 'భారత్ మాతా కీ జై'ని చూస్తాడు" అని ఆయన కవితాత్మకంగా చెప్పారు. మోదీ ఆపరేషన్ సిందూర్‌ను దేశంలోని ప్రతి తల్లి, సోదరి మరియు కుమార్తెకు అంకితం చేశారు. "మా సోదరీమణుల సిందూరాన్ని తొలగించడానికి శత్రువు చెల్లించే ధరను ఇప్పుడు ప్రతి ఉగ్రవాది తెలుసుకున్నాడు" అని ఆయన అన్నారు. "భారతదేశం బుద్ధుడి భూమి మాత్రమే కాదు, గురు గోబింద్ సింగ్ జీ యొక్క భూమి కూడా అని మోదీ పేర్కొన్నారు, శాంతి , ధైర్యం రెండింటినీ సమన్వయాన్ని భార్త చేస్తుందన్నారు. మోదీ అదంపూర్ పర్యటన పాకిస్తాన్ దాడుల తర్వాత ఎయిర్ బేస్‌లో సైనికుల ధైర్యాన్ని పెంచడానికి , పాకిస్తాన్ తప్పుడు ప్రచారాన్ని (ూ-400 రక్షణ వ్యవస్థ ధ్వంసం న) ఖండించడానికి ఉద్దేసించారని అనుకోవచ్చు. ఎయిర్ బేస్‌లో ఓతిఉ-29 జెట్ , ూ-400 వ్యవస్థ దృశ్యాలు పాక్ ఫేక్ చేసిందని తెలిపింది. ఈ సందర్భంగా "భారత్ మాతా కీ జై" , "వందే మాతరం" నినాదాలు అదంపూర్ ఎయిర్ బేస్‌లో మారుమోగాయి,

## పాకిస్తాన్ కు అంతులేని నష్టం జరిగింది

**లాహోర్ :** పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత బలగాలు గత వారం పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(ఖూఐ)లో 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి విజయవంతంగా నేలమట్టం చేశాయి. అనంతరం పాక్ డ్రోన్ దాడులు, క్షిపణి దాడులకు ప్రయత్నించగా భారత సైన్యం దుమ్మురేపింది. పాక్ నుంచి వచ్చిన వాటిని వచ్చినట్లు గాల్లోనే పేల్చివేసి విజయం సాధించింది. అంతటితో ఆగకుండా పాక్‌లోని పలు నగరాల్లో ఎయిర్ బేస్ కేంద్రాలపై భారత్ చేసిన దాడుల్లో తమకు నష్టం జరిగిందని పాకిస్తాన్ ఎట్టకేలకు అంగీకరించింది. భారత బలగాలు చేసిన ఆపరేషన్ సింధూర్ ప్రతీకార దాడుల్లో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని పాక్ ఒప్పుకుంది. ఆ దాడుల్లో మరో 78 మంది పాక్ సైనికులు గాయపడ్డారని స్పష్టం చేసింది. ఐదుగురు పాక్ ఆర్మీ, ఆరుగురు ఎయిర్ ఫోర్స్ సైనికులు ప్రాణాలు కోల్పోయారని పాక్ తొలిసారి ఒప్పుకుంది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో బైసరన్ లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడిలో ఓ నేపాలీ సహా 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దానిపై త్రివిధ దళాధిపతులతో సుదీర్ఘంగా చర్చించిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌కు రూపకల్పన చేసింది. మే 6-7 రాత్రి పాకిస్తాన్, పీఓకే లోని 9 ఉగ్రవాద శిబిరాలపై క్షిపణి, డ్రోన్ దాడులు చేసి వాటిని నేలమట్టం చేశాయి. భారత బలగాలు చేసిన ఆ దాడుల్లో కనీసం 100 మంది ఉగ్రవాదులు మరణించారని భారత బలగాలు ప్రకటించాయి. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. ఉగ్రవాదుల ఏరివేత, అంతానికి చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని లక్ష్యం పూర్తయ్యే వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.భారత్ ఉగ్రస్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, ఆర్మీ జోలికిగానీ, పాక్ ప్రజలను టచ్ చేయలేదని స్పష్టం చేసినా పాక్ పెడచెవిన పెట్టింది. మే 7 నుంచి మే 10 తేదీల మధ్య పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో భారతదేశంపై దాడికి ప్రయత్నించి నవ్వులపాలు అయింది. పాక్ నుంచి వచ్చిన డ్రోనల్లు, క్షిపణులతో పాటు ఫైటర్ జెట్స్ ను సైతం భారత బలగాలు ఎస్ 400 సాయంతో కూల్చేశాయి.

# అర్ధం కాని పవన్ స్ట్రాటజీ




**విజయవాడ :** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మౌనంగానే ఉంటూ తాను అనుకున్నది సాధిస్తున్నట్లు కనపడుతుంది. పవన్ కల్యాణ్ ఎన్నికల ముందు వరకూ కాస్త అగ్రెసివ్ గా కనపడేవారు. 2014 లో జనసేన పార్టీని పెట్టిన నాటి నుంచి ఆయన బహిరంగ సభల్లోనూ, రోడ్ షోల్లోనూ అన్ని పార్టీలపై విరుచుకుపడే వారు. తనకు ఒకసారి అధికారం ఇవ్వాలని పదే పదే కోరారు. 2019 ఎన్నికల్లో దారుణంగా ఓడించడంతో ఆయన ఆలోచన మారింది. 2014 తరహాలో కూటమిని ఏర్పాటు చేసి జగన్ ప్రభుత్వాన్ని అయితే గద్దెదించగలిగారు. పవన్ కల్యాణ్ అనుకున్నది సాధించారని, పట్టుదలతో ఆయన రాజకీయంగా తీసుకున్న వ్యూహాలు ఫలించాయన్న ప్రశంసలు అందుకున్నారు. 2024 లో సూపర్ కాంబినేషన్ తో కూటమి హిట్ అయింది. 164 స్థానాల్లో విజయం సాధించింది. జనసేన పార్టీ అయితే వందకు వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. పోటీ చేసిన అన్ని శాసనసభ స్థానాల్లోనూ, పార్లమెంటు స్థానాల్లోనూ గెలుపొందింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పవన్ హర్ట్ కాకుండా అన్నిజాగ్రత్తలు తీసుకుంటున్నారు. పవన్ కల్యాణ్ మైండ్ సెట్ తెలిసిన చంద్రబాబు అందుకు అనుగుణంగా ట్యూన్ అయ్యారు. పవణ్ ఏదీ తనకు కావాలని అడగరు. కానీ పవన్ ఆలోచనలను గుర్తించి చంద్రబాబు వాటిని అమలు చేస్తుండటంతో పవన్ కల్యాణ్ కూడా ఖుషీ ఫీలవుతున్నారు. ప్రధానంగా ఆయన తనకు కావాల్సిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖను పట్టుబట్టి తీసుకున్నారు.ఆ శాఖకు సంబంధించి పవన్ నుంచి ఏదైనా నోట్ వచ్చిన వెంటనే దానికి సంబంధించిన నిధులు ఆగడానికి వీలులేదని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు అధికారులకు జారీ చేశారు. పవన్ నుంచి వచ్చిన ఫైలు చూడాల్సిన పనిలేదని, నేరుగా తనకు ఆమోదం పంపాలని కూడా చంద్రబాబు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులకు చెప్పినట్లు టాక్. అందుకే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పవన్ తీసుకున్న నిర్ణయాలతో పాటు ఆయన కోరిన నిధులను కూడా వెంటనే సమకూర్చుతున్నారు. మరొక వైపు మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ ను తన సోదరుడిగా సంభోదిస్తూ ఆయనకు మంచి గౌరవమిస్తూ కూటమి ట్రాక్ తప్పకుండా వ్యవహరిస్తున్నారు.ఇక ప్రభుత్వం భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత చంద్రబాబు ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా కలవకపోయినా నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఆయన నుంచి అనుమతి తీసుకున్న తర్వాతనే జనసేనకు నామినేటెడ్ పదవులు కేటాయిస్తూ వస్తున్నారు. ఇటు జనసేన కూడా క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలంటే ఆ పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నది పవన్ అభిప్రాయం. ఈ మేరకు భర్తీ అయ్యే పోస్టుల్లో అగ్రభాగం టీడీపీ తీసుకున్నప్పటికీ జనసేనకు కూడా తగినన్ని ఇస్తూ పవన్ కల్యాణ్ మాటకు ప్రభుత్వంలో తిరుగులేదన్న సంకేతాలను చంద్రబాబు సయితం బలంగా పంపుతున్నారు. మొత్తం మీద మౌనంగా ఉండి పవన్ తనకు కావాల్సిన రీతిలో అన్నీ సాధించుకుంటున్నారని, ఇదొక రకం వ్యూహమని రాజకీయ విశ్లేషకులు అంటున్నా రు

# పార్టీ ప్లీనరీకి బ్రేక్



**కడప :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్లిప్తత పార్టీ శ్రేణుల్లో నిరాశ నింపుతుంది. కేవలం తాడేపల్లి కార్యాలయంలో సమావేశాలు పెడితే కుదరదు. పార్టీ ప్లీనరీ జరపాలన్న స్పృహ కూడా జగన్ కు లోపించింది. పార్టీ ప్లీనరీ ఎవరైనా నిర్వహిస్తారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్లీనరీ ఏర్పాటు చేసుకుని పార్టీ బలోపేతం పై చర్చించుకుంటారు. అంతేకాదు పార్టీకి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ప్లీనరీ ఒకటి రెండురోజులు జరిపితే ఈ కిక్కు వేరుగా ఉంటుంది. పార్టీ క్యాడర్ లో ఉత్సాహం మాత్రమే కాదు.. హాజరయిన కార్యకర్తలను చూసి ప్రత్యర్థులు సయితం ఆశ్చర్యపోతారు. అలాంటిది జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జరిపేందుకు కూడా చేతులు రావడం లేదు. ఆయన ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి జులై ఎనిమిదో తేదీన ప్లీనరీని ఏర్పాటు చేస్తారు. అయితే పార్టీ ఆవిర్భావం జరిగిన తర్వాత ప్లీనరీలు అతి కొద్దిసార్లు మాత్రమే నిర్వహించారు. అదీ అధికారంలోకి రాకముందు ఒకటి రెండు సార్లు మాత్రమే నిర్వహించారు. అంతే తప్ప పెద్దగా ప్లీనరీలను నిర్వహించిన దాఖలాలు లేవు. ఎందుకో తొలి నుంచి జగన్ ప్లీనరీ నిర్వహణ పట్ల అంతగా మొగ్గు చూపడం లేదు. ప్రత్యర్థిగా భావిస్తున్న తెలుగుదేశం పార్టీని తీసుకుంటే అధికారంలో ఉన్నా, లేకపోయినా మహానాడును ఖచ్చితంగా జరుపుతారు. అధికారంలో ఉన్నదానికంటే రెట్టింపు ఉత్సాహంతో అధికారంలో లేనప్పుడు టీడీపీ బాగా జరుపుకుంటుంది. గత ఎన్నికలకు ముందు ఒంగోలులో నిర్వహించిన మహానాడు పార్టీకి మంచి హైప్ తెచ్చిపెట్టింది.ఈ సంగతి జగన్ కు తెలియంది కాదు. కానీ ప్లీనరీ ఏర్పాటుకు మాత్రం జగన్ ముందుకు రావడం లేదు. ప్లీనరీ అంటే జగన్ కాదు.. కార్యకర్తలకు పండగ. ఎందుకంటే తమకు ఇష్టమైన పార్టీ ప్లీనరీకి దూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి జెండా పట్టుకుని మరీ నినదిస్తారు. కార్యకర్తలకు పార్టీ నాయకత్వం చేసేదేమీ ఉండదు. మంచి భోజనాలు పెట్టడం తప్పించి. అంతకు మించి కార్యకర్తలు కూడా ఏదీ కోరుకోరు. తమ ప్రత్యర్థి పార్టీలు పండగలా ప్లీనరీలు జరపుకుంటుంటే ఫ్యాన్ పార్టీ కార్యకర్తలు మాత్రం నిరాశగా ప్లీనరీ ఎప్పుడు పెడతారో? నన్న ఆశతో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్ కొన్ని నిర్ణయాలు ఇలా ఎందుకు తీసుకుంటారన్నది ఎవరికీ
కానీ మొన్న జగన్ పార్టీ ప్లీనరీపై స్పష్టత ఇచ్చారు. ఈ ఏడాది ప్లీనరీ లేదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫొటోలుకు దండలు వేసి మమ అనిపించేయడమేనని పరోక్షంగా చెప్పేశారు. వచ్చే ఏడాది బ్రహ్మండంగా జరుపుకుందామని చెప్పారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఒకే సారి ప్లీనరీ జరిపారు. ఇలా జగన్ తన నిర్ణయాలతో పార్టీని తానే నిర్వీర్యం చేసుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అప్పడు కూడా తాను పార్టీ శాశ్వత అధ్యక్షుడిగా ప్రకటించుకోవడానికే. ప్రతి ఏడాది ప్లీనరీ జరుపుతూ ఒక్కో ఏడాది ఒక్కో జిల్లాలో పెడుతుంటే అక్కడ వారికి మాత్రమే కాకుండా పార్టీ క్యాడర్ కు, నేతలకు కూడా ఉత్సాహం కలుగుతుంది. కానీ జగన్ మాత్రం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం ఆ పార్టీ క్యాడర్ చేసుకున్న పాపమేనని చెప్పాలి.

# కూటమిలో చిచ్చురేపుతున్న యార్లగడ్డ పదవి

**మచిలీపట్నం :** యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్.. ఈ పేరు తెలుగు రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. అలాగని ఈయన పూర్తిస్థాయి రాజకీయ నాయకుడు కాదు. అయితేనేం ఏ ప్రభుత్వం ఉన్నా.. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆయన స్థానం పదిలం. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ఓ పదిమంది సలహా సంఘం సభ్యులను నియమించింది. అందులో ఒకరు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. ఆయనకు ఇప్పుడు ఎలా పదవి వచ్చింది అన్నది ప్రశ్న. తప్పకుండా కూటమి నేతల సహాయం ఆయనకు ఉంటుంది. ఆ సాయంతోనే ఆయన పదవి పొందారు. అయితే చంద్రబాబుతో పాటు టిడిపిని వ్యతిరేకించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు పదవి ఎలా దక్కింది అన్నది ఇప్పుడు ప్రశ్న.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మంచి గుర్తింపు పొందారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే గౌరవం కూడా దక్కించుకున్నారు. టిడిపి తో పాటు చంద్రబాబును విమర్శించడంలో పోటీపడేవారు. సహజంగానే ఇది జగన్ మోహన్ రెడ్డిని ఆకర్షిస్తుంది. అందుకే కీలకమైన నామినేటెడ్ పోస్టులు కేటాయిస్తూ వచ్చారు. అయితే జగన్ గ్రాఫ్ పడిపోయిందని తెలుసుకున్నారో ఏమో కానీ.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో నిరసిస్తూ నామినేటెడ్ పదవికి రాజీనామా చేశారు. అటు తరువాత కూడా జగన్ భజన చేయడం మానలేదు. చంద్రబాబు పై విమర్శలు కూడా మానలేదు. అటువంటి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు కూటమిలో పదవి దక్కడం మాత్రం నిజంగా విశేషమే. అయితే అది పెద్ద పదవి కాకపోయినా.. గత అనుభవాల దృష్ట్యా యార్లగడ్డకు ఇవ్వడం మాత్రం నిజంగా సాహసమే. 2014 నుంచి 2019 మధ్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చేసిన హడావిడి అంతా కాదు. అప్పటివరకు గుర్తించిన ప్రభుత్వాలకు భిన్నంగా చంద్రబాబు సర్కారు వ్యవహరించింది. ఆ మాస్టారు ని దూరం పెట్టింది. దీనిని సహించుకోలేకపోయారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. చంద్రబాబు సర్కార్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని రేచ్చిపోయారు. మాతృభాషను చంపేస్తారా అంటూ నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి పంచన చేరి చంద్రబాబు సర్కార్ పై విషం చిమ్మే మేధావుల్లో చేరిపోయారు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్. అప్పటినుంచి చంద్రబాబు సర్కార్ పై విమర్శలు చేయడమే ఆయన పని. అందుకే 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీప్రసాద్ కు రెండు పదవులు ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయినా సరే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు సమయంలో ఆ రెండు పదవులకు రాజీనామా చేశారు. సరిగ్గా ఎన్నికల ముందు సీన్ చూసి కూటమి తరపున ప్రచారం చేస్తానని చెప్పుకున్నారు. కానీ ఆయన సేవలను కూటమి వినియోగించుకోలేదు. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో జన్మించారు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. మంచి విద్యాధికుడు కూడా. ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో ఆచార్యుడిగా పని చేశారు. హిందీలో ఎంఏ పట్టా పొందారు. తెలుగు హిందీ భాషల్లో పిహెచ్డి పట్టాలు కూడా సాధించారు. నందిగామ కె.వి.ఆర్ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేశారు. ఏయూలో ఆచార్యుడిగా 29 మంది విద్యార్థులకు పీహెచ్డీ మార్గదర్శకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ చైర్మన్ గా, లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షుడిగా, ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా చాలా రకాల పదవులు చేపట్టారు. పద్మ అవార్డులు కూడా దక్కించుకున్నారు. 1992లో అయితే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. అందుకే అన్ని ప్రభుత్వాలు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు ప్రాధాన్యమిస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు టిడిపిని వ్యతిరేకించిన లక్ష్మీప్రసాద్ కు పదవి రావడం మాత్రం విశేషమే.

## పెద్దిరెడ్డి కుటుంబంపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల అక్రమణలకు సంబంధించిన అంశాలపై ఆయన సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం చర్చించారు. అదేవిధంగా అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా నిర్లక్ష్యం వహించి, వాటిని సంరక్షించలేకపోయిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం ఆస్థాయిలో ఎందుకు లేదో అధికారులు దష్టి పెట్టాలని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బందం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని... దీనిని విక్రయించడం ద్వారా పెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి...వాటి విలువ ఎంత అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చెప్పారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025%-%26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. అటు, ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 2024%-%25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చింది అని అధికారులు వివరించారు.

## మురళీ నాయక్ త్యాగానికి దేశం రుణపడి ఉంది

-మొదటిపేజీ తరువాయి

జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోంది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం జవాన్ కుటుంబానికి అందిస్తాం. దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారు.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంది మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. మురళీ కుటుంబానికి వైయస్ఆర్సీపీ అండగా ఉంటుంది" అని వైయస్ జగన్ అన్నారు.

## ఆ నలుగురు ఎవరు...

**నెల్లూరు :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ విస్తరణకు సిద్ధమయ్యారు. వచ్చే నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఇది ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ నేతలను పక్కన పెట్టి మరీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు... ఎవరికీ సీనియర్ నేతలన్న వారికి మంత్రి పదవులు దక్కలేదు. ఎన్నోఏళ్లుగా తాము పార్టీని నమ్ముకుని ఉంటే తమకు విషయంలో ఇలా జరిగిందేమిటి? అనేక మంది సీనియర్ నేతలు నొచ్చుకున్నారు. బయటపడకపోయినా మనసులో మాత్రం అసంతృప్తిగానే ఉంటున్నారు. దీంతో విస్తరణలో అయినా తమకు స్థానం దక్కుతుందేమోనని భావిస్తున్నారు.చంద్రబాబు ఒకరకంగా యువకులను మంత్రులుగా చేసి పాలనను పరుగు పెట్టించాలని భావించారు. కొందరయితే భవిష్యత్ లో లోకేష్ నాయకత్వం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న టాక్ కూడా బలంగా వినిపించింది టాలెంట్ కన్నా, సీనియారిటీ కన్నా కొత్త వాళ్లకు అవకాశమివ్వడంలో మర్మం తెలియక అనేక మంది పార్టీ కార్యకర్తలు కూడా ఒకరకంగా ఇలా ఎందుకు జరిగిందబ్బా? అని తమలో తాము ప్రశ్నించుకున్నారు. కానీ ఎవరికి సరైన సమాధానం మాత్రం దొరకలేదు. నిర్దాక్షిణ్యంగా చంద్రబాబు సీనియర్లను పక్కన పెట్టడం గతంలో ఎన్నడూ జరగకపోవడంతో దీనికి కారణాలేమిటన్న దానిపై లోతుగానే తెలుసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఏడాదిలోనే వారిలో కొందరికి సీన్ లేదని అర్థమయింది.తమ శాఖలపై పట్టు సంపాదించుకోవడం మాట అటుంచి కనీసం వారికి అప్పగించిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు కొంత ఆందోళన చెందుతున్నారని తెలిసింది. జిల్లాల్లోనూ, నియోజకవర్గాల్లో నేతల మధ్య, కూటమి నేతల మధ్య సయోధ్యకు కూడా వీరు ప్రయత్నించడం లేదని, కొందరు అసలు జిల్లాల పర్యటన చేపట్టకపోవడంపై కూడా చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. దీంతో పాటు వైసీపీ నుంచి వస్తున్న విమర్శలకు సరైన సమాధానం కూడా మంత్రులు చెప్పలేకపోతున్నారన్న భావన చంద్రబాబులో బలంగా నాటుకుపోయింది. దీంతో మంత్రి వర్గ విస్తరణంలో ముగ్గురు నుంచి నలుగురిని తప్పించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.వచ్చే నెలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని చంద్రబాబు భావిస్తున్నట్లు పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. జనసేన ఎమ్మెల్సీ నాగబాబును మంత్రివర్గంలో తీసుకునే కార్యక్రమం ఒకటుంది. ఈ కార్యక్రమంలోనే ముగ్గురి నుంచి నలుగురు మంత్రులను తప్పించి వారి స్థానంలో సీనియర్ నేతలను మంత్రులుగా చేయాలని భావిస్తున్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో తమకు అవకాశం గ్యారంటీ అని సీనియర్ నేతలు గట్టిగా నమ్ముతున్నారట.ఇక మరో రెండేళ్ల తర్వాత మళ్లీ విస్తరణ చేపట్టి ఎన్నికల టీం ను కూడా చంద్రబాబు సిద్ధం చేసుకుంటారని, అందుకోసం యువనేతల పదవులకు ఎసరు వచ్చినట్లేనన్న ప్రచారం పార్టీలో ఊపందుకుంది. అందుకే జూన్ నెల వస్తుందంటే మంత్రుల గుండెల్లో దడ మొదలయిందట.

## రివర్స్ గేర్‌లో వై నాట్ కుప్పం

**తిరుపతి :** వై నాట్ కుప్పం అంటూ హడావిడి చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని శపథం చేశారు. అంతటితో ఆగకుండా కుప్పంలో చంద్రబాబు పర్యటిస్తున్న సమయంలో అడ్డుకున్నారు కూడా. ఒకానొక దశలో దాడి చేసిన ప్రయత్నం చేశారు. అటువంటి కుప్పంలో ప్రస్తుతం సీన్ రివర్స్ అయ్యింది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకునేందుకు కూడా పడరాని పాట్లు పడుతోంది. కుప్పంలో స్థానిక సంస్థలతోపాటు మున్సిపాలిటీని గెలిచేసరికి చంద్రబాబును సైతం ఓడిస్తామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కయ్యానికి కాలు దువ్వాయి. అక్కడ వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ ను ఎమ్మెల్సీగా చేసేసరికి ఆయన నేనే ఎమ్మెల్యేను అన్నంత రేంజ్ లో విరుచుకుపడ్డారు. వెనుకా ముందు చూసుకోలేదు. అయితే ఇప్పుడు అదే భరత్ పై తిరుగుబాటు చేస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. భరత్ ను నమ్ముకుంటే పార్టీ తుడుచుపెట్టుకుపోతుందని హెచ్చరించారు. హాయ్ కమాండ్ కు హెచ్చరికలు పంపారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబుపై పోటీ చేశారు భరత్. జగన్ ప్రభంజనంలో చంద్రబాబు మెజారిటీ తగ్గింది. దీంతో భరత్ ను కార్నర్ చేసుకుని రాజకీయం మొదలుపెట్టారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తన పుంగనూరు కంటే కుప్పం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఇక కుప్పంలో చంద్రబాబును ఓడించడమే తరువాయి అన్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించారు. జగన్మోహన్ రెడ్డి సైతం చంద్రబాబు పై భరత్ గెలిస్తే మంత్రి పదవి ఇస్తానని ప్రకటించారు. అయితే వారు ఒకటి తలిస్తే కుప్పం నియోజకవర్గ ప్రజలు మరోలా తలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తుడుచుపెట్టుకుపోయింది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ భరత్ నియోజకవర్గంలో కనిపించకుండా మానేశారు. ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నారు. ఈ తరుణంలో నియోజకవర్గంలోని శాంతిపురం జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసులు, సీనియర్ నేత ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి భరత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భరత్ తెలుగుదేశం పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయారని విమర్శించారు. టిడిపికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. భజన పరులకి పదవులు ఇస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి మేలు చేసేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు

## సంపాదకీయం

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి

తెలంగాణ చరిత్రలో నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గాన్ని చూపినవిగా నిలిచాయి. ఆ ఉద్యమాలకు ప్రాణం పోసిన వారు అనేకమందే ఉన్నా, వారిలో నూతి విశ్వామిత్ర వంటి నాయకులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన ఆర్యసమాజ తత్త్వాల ప్రభావంతో ఆక్రమిత రాజ్యాన్ని ఎదిరించిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయన జీవితం– శీలవంతమైన తపన, సాంఘిక స్పృహ, ధర్మ నిష్ఠకు ప్రతీక. ఆయన ఆర్యసమాజం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, నిజాం పాలనను వ్యతిరేకించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన ఆయన, ఆ ప్రాంతంలో ఉద్యమాన్ని నడిపించారు. నూతి విశ్వామిత్ర (1926–2005) నిజాం పాలన వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆర్యసమాజ నాయకుడు. ఆయన 1926 మే 14న జన్మించారు.నూతి విశ్వామిత్ర జన్మించిన నల్గొండ జిల్లా అప్పట్లో నిజాం పాలనలో ఉన్నది. ప్రజలపై ఆ పాలకుల దమన విధానాలు తీవ్రంగా ఉండేవి. సామాన్యులకు న్యాయం దొరకని పరిస్థితుల్లో మతపరమైన వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆర్యసమాజ ప్రభావంతో ప్రజలకు అక్షర జ్ఞానం, స్వాతంత్ర్యం, సమానత్వం అనే విలువల పట్ల అవగాహన కలిగించారు. ఆర్యసమాజం ద్వారా వచ్చిన వేదాధారిత సమాజ దృష్టితో ఆయన గ్రామగ్రామాన ప్రచారం సాగించారు. శుద్ధి ఉద్యమం ద్వారా మార్పిడులను తిరిగి హిందూ మతంలో చేర్చే ప్రయత్నాలు, సమాజ పునర్నిర్మాణానికి ఊపిరిలా పనిచేశాయి. ఆర్యసమాజం ద్వారా మతపరమైన చైతన్యం కలిగించిన ఆయన, రాజకీయంగా కూడా ప్రజల్లో ఉద్యమ తీవ్రతను కలిగించారు. నిజాం రాజ్యంలో హిందూ ప్రజలపై ఉన్న ఒత్తిడిని గమనించిన విశ్వామిత్ర, మొదట ప్రజల్లో ధైర్యం నూరిపోశారు. తర్వాత వారి ఆత్మ బలాన్ని రాజనీతిక మార్గంలో మార్చేందుకు కృషిచేశారు. ఆయన ప్రసంగాలు, భిన్న వర్గాల మధ్య సమభావనకు నాంది పలికాయి. ఆయన అభిప్రాయంలో మతం ఎప్పుడూ మానవ హితం కోసం ఉండాలి కాని అధికారిక హింసకు అడ్డం కాలేదు. 1940లలో ఆయన స్థానిక యువకులతో కలిసి ఆరెంజ్ ఆర్మీ అనే రహస్య విప్లవ సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో యువకులు, రైతులు, దళితులు పాల్గొని, నిజాం ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎదుర్కొనే ప్రయత్నం జరిగింది. ఈ ఆర్మీ సంస్థ ప్రభుత్వ భూముల ఆక్రమణ, జమీందార్ల దోపిడీని వ్యతిరేకించే కార్యక్రమాలు చేపట్టింది. దేశవ్యాప్తంగా గాంధీ ప్రారంభించిన అసహకార ఉద్యమం ప్రభావం ఆయన పైనా పడింది. కానీ, నిజాం రాజ్యంలో బ్రిటీష్ శాసనాల కన్నా బలమైన ఉగ్ర నిర్భందాలు ఉండటంతో, ఉద్యమం గుప్తంగా, సాయుధంగా మారాల్సిన అవసరం ఏర్పడింది. 1946 నుండి ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సమయంలో ఆయనకు నాయకత్వం లభించింది. నిజాం రాజ్యంలో భూములు దళారుల చేతిలో ఉండి, రైతు దాస్య జీవితం గడిపేవాడు. మున్సిపాలిటీలలో, పోలీస్ వ్యవస్థలో, విద్యా సంస్థలలో మతపరమైన వివక్షా చెలామణిలో ఉండేది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు భావజాలం, ఆర్యసమాజ సిద్ధాంతాలు కలిసిపోయి ప్రజలలో తిరుగుబాటుకు రూపమిచ్చాయి. నూతి విశ్వామిత్ర ఆ ఉద్యమాలకు నైతిక మార్గదర్శకుడిగా నిలిచాడు. ఆయుధాన్ని చేతబట్టి పోరాడే వారికి ఆయన మాటలే స్ఫూర్తిగా నిలిచాయి. అన్ని దిక్కుల నుంచీ వచ్చిన ఒత్తిడులను ఎదుర్కొంటూ, ఆయన భయపడకుండా ప్రజల పక్షాన నిలిచారు. ఆయన పరోక్షంగా ప్రజలకు 'ఆత్మరక్షణ హక్కు' అనే భావనను బలంగా బోధించారు. ఆయన తన మతసామరస్య ప్రసంగాల్లో ఎక్కడా ద్వేష భావన రేకెత్తించ లేదు. హింసను ప్రేరేపించలేదు. కానీ అబలుల పరిరక్షణ కోసం ధైర్యంగా నిలవాలన్న సందేశాన్ని ఇచ్చారు. నిజాం పాలన అంతరించాక కూడా ఆయన జీవితం ప్రజల మధ్యనే సాగింది. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలపై తన సూచనలు, విమర్శలు ఓ స్వచ్ఛతను కలిగి ఉండేవి. ఆయన విద్యాభివృద్ధిపై, బాలికా విద్యపై ఎక్కువ దృష్టి పెట్టారు. గ్రామాల్లో యువతను సంఘటనలుగా మారుస్తూ, వారిని ప్రజాసేవకు సిద్ధం చేసారు. ఆయనకు పదవుల పట్ల ఆశక్తి లేకపోయినా, ప్రజల మన్నన సంపాదించడంలో ముందుండేవారు. ఆర్యసమాజం నిర్వహించిన పాఠశాలలు, వేద పాఠశాలలు ఆయన ఆశయాల ప్రతిరూపాలుగా నిలిచాయి. ఆయన 2005 డిసెంబర్ 3న హైదరాబాద్లో తల గాయంతో మరణించారు. నూతి విశ్వామిత్రకు తగిన స్థాయిలో చరిత్ర రికార్డుల్లో స్థానం దక్కలేదు. కానీ ఆయన జీవితం మౌనంగా ప్రసారమైన ఉద్యమ గాథ. ఆయన రాసిన కొన్ని ఆత్మపరిశీలనాత్మక రచనలు, భాషణలు ఇంకా వ్యక్తిగత డైరీలు ఇప్పుడు కూడా విద్యార్థి పరిశోధకులకు ఒక కొత్త వేదంగా నిలుస్తున్నాయి. నూతి విశ్వామిత్ర జీవితం ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన సేవలు తెలంగాణ చరిత్రలో చిగస్థాయిగా నిలిచిపోతాయి. ఈరోజు తెలంగాణ రాజ్యంగా ఏర్పడినప్పటికీ, అలాంటి గొప్ప యోధుల సేవలు మరువకూడదు. వారి త్యాగాల వల్లే ఈ భూమి గర్వించగలిగిన స్థాయికి వచ్చింది. నూతి విశ్వామిత్ర ఆత్మగౌరవం, మానవహక్కుల పట్ల నిబద్ధత, ఆర్యసమాజ స్ఫూర్తితో చేసిన ఉద్యమం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నూతి విశ్వామిత్ర జీవిత కథ అనేది ఒక ప్రజా యోధుని గాథ మాత్రమే కాదు. అది ఒక ఉద్యమం ప్రతిబింబం, ప్రజల సంకల్పానికి నిలువెత్తు రూపం. నిజాం రాజ్యంలో అణచివేత ఎదుర్కొన్న తెలంగాణ మట్టిలోంచి మొలిచిన ఈ ధీరుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక ఊహించని శక్తి. ఇలాంటి వ్యక్తుల జీవితాలను మనం గుర్తించాల్సిన అవసరం ఇప్పుడు మరింత ఉంది.

## మంచీ–చెడూ నేర్పితేనే

# మంచి పౌరులయ్యేది!

భావిభారత భవితవ్యాన్ని ఘనంగా ఆవిష్కరించంలో నేటి బాలలకు, విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు తగిన మార్గ నిర్దేశం చేయాలి. ఎక్కడో జరిగిన అవాంఛనీయ సంఘటనలకు భయపడి, తమ పిల్లలు కూడా అదే బాటపడతారనే భయంతో, పిల్లల విషయంలో చూసీ చూడనట్లు వ్యవహరించడం వలన భవిష్యత్తులో జరిగే అనర్థాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయి. అతి గారాబంతో పిల్లలను పెంచడం మంచిది కాదు. విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలి. ఈ మధ్యకాలంలో చాలామంది విద్యార్థులను చూస్తున్నాం. ఫోన్ కొనివ్వలేదని, ల్యాప టాప్ చూడనివ్వలేదని, బాగా చదువుకోమంటున్నారని, మార్కులు సరిగా రాలేదని, తల్లిదండ్రులు మందలించారని, ప్రిన్సిపల్ తిట్టాడని, ఉపాధ్యాయుడు కొట్టాడని ఇలా వేర్వేరు కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి గురించి వింటూనే ఉన్నాం. అడిగినవన్నీ కొనిచ్చి, అతి గారాబం చేయడం వలన, పొగడ్తలకు అలవాటుపడి, ఎప్పుడో ఒకసారి తల్లిదండ్రులు తిట్టినందుకు తీవ్రంగా మనస్తాపం చెంది, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న నేటితరం బాలల, విద్యార్థుల మానసిక స్థితిని గురించి తల్లిదండ్రులు కూలంకషంగా అధ్యయనం చేయాలి. మంచి పని చేస్తే చిన్న ప్రశంస, చెడ్డ పని చేస్తే మందలించడం అవసరం. దాదాపు 5 సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లలపై భారం మోపకూడదు. ఆటపాటలతో, మన వ్యవహారశైలితో వారికి ప్రేమాప్యాయతలను చవిచూపించాలి. చిన్నచిన్న కథలద్వారా, పాటలద్వారా వారికి లోకం గురించిన ప్రాథమిక అవగాహన కలిగించాలి. టివిలకు, మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి. పుస్తకాలలోని బొమ్మల ద్వారా జ్ఞానం వైపు దృష్టిని మళ్ళించాలి. స్పష్టమైన ఉచ్చారణ అలవాటు చేయాలి. నాట్యం, సంగీతం వైపు ఆసక్తి కలిగేలా చేయాలి.

కేవలం రెండు మూడు సంవత్సరాల వయసులోనే స్కేటింగ్, స్విమ్మింగ్ వంటి వాటి జోలికిపోవద్దు. 5 సంవత్సరాలు దాటిన తర్వాత పిల్లలకు వారి తప్పొప్పులను తెలియ చేసి, సన్మార్గంలో పెట్టడం అవసరం. అలాకాకుండా ఏం చేసినా పొగడుతూ, పెంచడం వలన పిల్లలు మనకు తెలియకుండానే ఒక కంఫర్ట్ అండ్ సెన్సిటివ్ జోన్‌లోకి వెళ్ళి పోతున్నారు. ఎండలోకి వెళ్ళనీయకుండా, వానకు తడవనీయకుండా, దుమ్ము ధూళి సోకనీయకుండా, ముట్టుకుంటే హాండ్ వ్యాష్ చేసుకునే విధంగా పెంచడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తితగ్గిపోతుంది. చేతులు కడుక్కోవాలి. కాని ఖరీదైన హ్యాండ్ వాష్‌తో కాదు. బలమైన ఆహారం పెట్టండి. చికెన్లు, మటన్లు, బిర్యానీలు తింటే బలమొస్తుందనే భ్రమను వీడండి. రోజూ ఒకే రకమైన తిండి పెట్టకండి. మెనూ మార్చండి. పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందేటట్లు చూడండి. చిన్నప్పటి నుండే రుచిపచీ లేని ఆహారం పెట్టి పిల్లలను చప్పిడి కూటితో రుచికి దూరం చేయకండి. కెమికల్ ఫుడ్‌కు పిల్లలను దూరం ఉంచాలి. తల్లిదండ్రులకు, బంధువులకు, పెద్దలకు పిల్లలను దగ్గర చేయాలి. అప్పుడప్పుడూ గ్రామీణ వాతావరణాన్ని పిల్లలకు పరిచయం చేయడం. ప్రకృతి అందాలను పిల్లలను ఆస్వాదించనీయండి. పిల్లలకు చిన్నప్పటినుండే మంచి మంచి ప్రదేశాలను చూపించండి. మంచి వాతావరణంలో పెరిగేటట్లు చేయండి. తల్లిదండ్రులు పద్ధతిగా ఉంటే పిల్లలు కూడా పద్ధతిగా పెరుగుతారు. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. ఆటపాటలతో, చదువు సంధ్యలతో, అందరితో కలివిడిగా ఉండేటట్టు పిల్లలను పెంచండి. మంచి చదువు, సంస్కారం, ఇతరులకు పెట్టే గుణం, మంచిని పంచే గుణం పిల్లలకు నేర్పండి. కుళ్ళు, కుతంత్రాలు, స్వార్థపూరిత మైన మనస్తత్వాలను విడనాడి, పిల్లలను సద్గుణాలతో పెంచండి. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలుస్తుంది. పిల్లల పెంపకం అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలోసాగాలి. పెద్దలను గౌరవించకపోవడం, తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం, మేలుచేసిన వారికి కీడును తలపెట్టడం, కృతజ్ఞత మరచి ప్రవర్తించడం, స్వార్థం పతాక స్థాయికి చేరడం నేటి సమాజంలో చూస్తున్నాం. పెట్టి తినే సంస్కృతి పోయి, దోచుకుని తినే సంస్కృతి ప్రబలింది. ఇలాంటి లక్షణాలు గల వాతావరణంలో పిల్లలు పెరిగితే వారు భవిష్యత్తులో ఎలా తయారవుతారో వేరే చెప్పనక్కరలేదు. ఆకాశంలో విహరిస్తూ, నేలను తూలనాడడంలో ఔచిత్యం లేదు. నింగినంటే భవనాలకు కూడా నేలే ఆధారమన్న సత్యం విడవరాదు. మట్టిలో కలిసే శరీరాలకు మేలిమి రంగులు పూసి, మట్టి వాసనను అసహ్యించుకోవడం అత్యంత అసహ్యకరం. నేలవిడిచి సాము చేయడం మూర?త్వం. వృక్షం శాఖోపశాఖలుగా విస్తరించి, మహా వృక్షమైనా దాని వేళ్ళు మట్టిలోనే ఉంటాయన్న నిజం మరిస్తే ప్రమాదం. ఎవరు, ఎంత ఎత్తుకు ఎదిగినా, వారి చూపు భూమిపై కేంద్రీకరించక తప్పదు. ఆకాశం వైపు చూస్తూ నడిస్తే, నేలపై బోర్లాపడక తప్పదు. అప్పుడు కూడా నేలే ఆధారం. దారం లేని గాలి పటం నేలపై పడకతప్పదు. దీనిని బట్టి మనకు విషయం అర్థం కావాలి. వెలుగు నిచ్చిన దీపాన్ని ఆర్పేసి, ఎక్కించిన నిచ్చెనను కూలదోసి, అవహేళన చేయడం మూర?త్వం. గాలికి వంగిన చిన్న మొక్కను అలాగే వదిలేస్తే ఆ మొక్క పెరిగి వంకర టింకర చెట్టుగా తయారవుతుంది. వంగిన మొక్కను నిటారుగా నిలబెట్టడానికి చిన్నకర్రతో మొక్కను కట్టినట్టు, సద్గుణాలతో, మంచి మాటలతో పిల్లలకు చిన్నతనం నుండి విలువలను నేర్పితే పెద్దయ్యాక రుజుమార్గంలో పయనించే అవకాశమేర్పడుతుంది.

పిల్లలకు నీతికథలను వినిపించండి. మన పెంపకాలు ఎంత పటిష్టంగా ఉన్నా పెరిగి పెద్దయ్యాక మారిపోయేవారు కూడా ఉంటారు. మన ప్రభావం కంటే దుష్టుల ప్రభావం వారిపై అధికంగా ఉండడం, లొంగిపోయే బలహీనమైన మనస్తత్వం కలిగి ఉండడం దీనికి కారణం. వ్యక్తిత్వం బలంగా ఉండాలి. బంధాలను భారంగా భావించకూడదు. మారిపోయే మనస్తత్వాల వలన వ్యక్తిత్వం దెబ్బతింటుంది. చిన్నప్పటి నుండి మంచిగా పెరిగినా, పెరిగి పెద్దయ్యాక దుర్జనుల సాంగత్యంలో దుర్బోధలకు బానిసలై సద్గుణాలు కోల్పోవడం ఆరోగ్యానిచ్చే ఔషధాన్ని వదిలేసి, మత్తును కలిగించే మాదకద్రవ్యాల వెంటపడడం లాంటిది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా బాల్యంలోనే సద్గుణాలకు, వివేకానికి బలమైన పునాదులు పడాలి. నేల మీద నిలబడడమే కాదు, మాట మీద నిలబడడం కూడా నేర్పాలి.

# స్కైలాబ్ భయోత్పాతం


స్కైలాబ్...ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియకపోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈనాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షంలో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్–1ని 1957–అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజుకున్నాయి. ఆ తర్వాత అంతరిక్షంలోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌరకుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించుకున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాలపాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహ జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 –10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింపచేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనాపడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది. తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తివేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించినట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొనబోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణంలోకి ప్రవేశించి స్కైలాబ్ విచ్ఛిన్నమైపోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపైపడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమై పోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది. దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి.

# జ్ఞాననదిలో ముక్తిస్నానం

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం జలసంధి కాదు. ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం. వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైనది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తథీ సిందుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించినప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి. తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించ బడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమిపై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది. బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి. గంగ, యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి. ఈసారి పుష్కరాల ప్రధాన ఘట్టాలు ఉత్తర భారతంలో జరుగు తున్నాయి. మానా గ్రామం నుంచి బద్రినాథ్ దాకా, హరిద్వార్ నుంచి కురుక్షేత్ర, పుష్కర, ప్రయాగ్ వరకు, దక్షిణాన కాళేశ్వరంలో పుష్కరాల వేడి కనిపిస్తోంది. భక్తులు సరస్వతీ తీరాలకు చేరి స్నానాలు, తర్పణాలు, పూజలు ఆచరిస్తారు. దక్షిణ భారతదేశం లోనూ కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘట్టాలు సందడి చేయ నున్నాయి. ఇక్కడ గోదావరికి సరస్వతీ ప్రతిరూపంగా పూజలు నిర్వహించడం విశేషం. విద్యకు ప్రతీకగా సరస్వతీని సేవించే గుడుల వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ, తమిళనాడులోనూ తీరాల పట్ల భక్తి, అభిమానం కనబడుతోంది. పుష్కరాలు కేవలం జలస్నానం అనుభూతి మాత్రమే కాదు. ఇది ఒక ఆధ్యాత్మిక దిశానిర్దేశం. భక్తులు పుణ్యకాలంలో నదీతీరాలకు చేరి వేద పారాయణాలు, సామూహిక పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు. పుష్కర స్నానం ద్వారా శరీర శుద్ధితో పాటు ఆత్మ శుద్ధి కోరుతారు. పితృదేవతలకు తర్పణం చేస్తూ పరమశాంతిని పొందాలనే ఆశయం ఉన్నది. పురాణాల్లో దశరథుడు పుష్కర స్నానంతో పాప విమోచన పొందినట్లు రామాయణం పేర్కొంటుంది. ఇదే భావన జనాల్లో విశ్వాసంగా స్థిరపడింది.ఈ పుష్కరాల సమయంలో విద్యా సంస్థలు, వేద పాఠశాలలు, గురుకులాలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు గురువులతో కలిసి సరస్వతీ హోమాలు చేస్తూ జ్ఞానార్జనంలో నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. ఈ కాలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, ఆహార దానాలు, అనాథాశ్రమాల సేవలు భక్తుల చేతులారా జరుగు తున్నాయి. ఇది భక్తిని అనుభూతిగా, సేవగా, సమానత్వంగా మలిచే సంధి. ఈ సందర్భం మనకు వేద పరిణతిని గుర్తుచేస్తుంది.

## తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు

# గర్భవతులకు వైద్య పరీక్షలు





**బద్వేల్ మే 13 (ప్రజా జ్యోతి న్యూస్) :** మంగళవారం నాడు బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బద్వేల్ డాక్టర్ జి. ప్రత్యుష స్త్రీ వ్యాధి నిపుణులు వచ్చి గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యుష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహార లోపం రక్తహీనత లేకుండా గర్భిణీ సమయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు సురక్షిత కాన్పులను గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కష్టతరమైన వారిని గుర్తించి ప్రత్యేక స్కానింగ్ కొరకు పై ఆసుపత్రులకు వైద్య పరీక్షల కొరకు రేఫర్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ కె. చంద్రావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. వెంకటమ్మహెల్త్ సూపర్వైజర్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య పరీక్షలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషక పదార్థాలు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులు జరుగుతే జననీ సురక్ష యోజన, శిశు జనని సురక్ష పథకాల 108, 102 వాహనం ద్వారా అందజేయు సేవలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానంతరము గర్భిణీ స్త్రీలందరికి తిప్పన్నపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వారు ఏ. ఎన్. యం, పి. విజయశాంతి, అల్పాహారము ఏర్పాటు చేసి, డాక్టర్ ప్రత్యుష మరియు డాక్టర్ జె. వినయ కుమార్ ద్వారా భోజనం అందించడమైనది ఈ కార్యక్రమము ప్రతినెల 9,10 వ తారీఖున జరుగుతుంది కాబట్టి ప్రతి గర్భిణీ స్త్రీలు, కష్టతరమైన గర్భిణీ స్త్రీలను గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యము పరీక్షలు చేయించి 102,108 సేవలు ఉపయోగించుకోవలసినదిగా పేర్కొన్నారు. అదేవిధంగా పూర్వస్థ పిండ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరము కావున బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకొని పోయి బాలికల యొక్క నిష్పత్తి పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని బి వెంగయ్య హెల్త్ ఎడ్యుక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్. కె.చంద్రావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎం లక్ష్మీ దేవి, రమాదేవి, వాణిశ్రీ గంగాదేవి, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక,సాహితీ రంగాలలో సేవలకు అవార్డు అందుకున్న యర్రంశెట్టి.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి న్యూస్ (కొట్టి రామం) మే 13.** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సామాజిక సాహితీ సాంస్కృతిక రంగాలలో వివిధ సంస్థల ద్వారా అత్యున్నతమైన సేవలందిస్తున్న శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం జాతీయ సామాజిక సేవా అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులయూనియన్(ఎపిజెయు) 5 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డ్స్ 2025 కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు, మైనారిటీ వ్యవహారాల సలహాదారులు మాజీ శాసనమండలి అధ్యక్షులు ఎం ఎ షరీఫ్ చేతుల మీదుగా యర్రంశెట్టి వెంకటరత్నం ను సత్కరించి ఈ అవార్డు అందచేశారు. సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న సేవామూర్తులను ఎంపిక చేసి ఘనంగా సత్కరించి వారికి జాతీయపురస్కారాలను అందచేస్తున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియచేసారు. వెంకటరత్నం జాతీయ సేవా పురస్కారం అందుకోవటం పట్ల హరివిల్లు అధ్యక్షులు వంగా నరసింహారావు రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు సంస్కారం భారతి జిల్లా అధ్యక్షులు చేగొండి వి వి సత్యనారాయణ మూర్తి సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి గుత్తుల సత్యనారాయణ మూర్తి తదితరులు అభినందించారు.

# దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దాం...





**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెరీం మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత పట్టణంలో నిర్వహించిన 'క్యాండిల్ ర్యాలీ'లో పాల్గొన్న పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు యుద్ధభూమిలో అమరులైన సైనికులకు మద్దతుగా నినాదాలు చేసిన యువత కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో టూరిస్టులపై తీవ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన భారత పౌరులకు, అందుకు ప్రతిగా భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సిందూర్ ఆపరేషనులో ప్రాణాలను కోల్పోయి, అమరులైన భారత సైనికుల ఆత్మకు శాంతి చేకూర్చాలనే లక్ష్యంతో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మే 12న చేపట్టిన 'క్యాండిల్ ర్యాలీ' రాష్ట్ర హెరీం మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనిత, ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెరీం మరియు విపత్తుల నిర్వహణ మంత్రివర్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ - భారతదేశం ఎంత సంయమనం పాటించినప్పటికీ పాకిస్తాన్ దేశం ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా దుందుడుకు చర్యలు పాల్పడుతుందన్నారు. కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం వెళ్ళిన టూరిస్టులపై తీవ్రవాదులు 26మంది టూరిస్టులను, వారి మతాలను అడిగి, విచక్షణ రహితంగా కాల్పులు జరిపి, వారి కుటుంబ సభ్యుల ముందే హతమార్చడం హేయనీయమైన చర్యల అన్నారు. దీనికి ప్రతిగా భారత ప్రభుత్వం మహిళా అధికారుల నేతృత్వంలో సిందూర్ ఆపరేషన్ చేపట్టి, దేశ సరిహద్దుల్లోని తీవ్రవాదుల స్థావరాలపై దాడులు చేసిందన్నారు. అంతేతప్పా, పాకిస్తాన్ ప్రజలపైనగాని, వారి సైన్యం పైన గాని భారత సైన్యం ఎటువంటి దాడులకు పాల్పడలేదన్నారు. కానీ, పాకిస్తాన్ విచక్షణ మరిచి, భారత్ సైన్యంపై దాడులకు పాల్పడిందన్నారు. ఈ పోరాటంలో అమరులైన భారత సైనికుల కుటుంబాలకు మనమందరం అండగా నిలవాలన్నారు. మన రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ దేశ రక్షణకు పరితపించి, సైన్యంలో చేరి, సిందూర్ ఆపరేషనులో పాల్గొని వీరమరణం పొందారన్నారు. తాను మురళి నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్నానని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చానన్నారు. మురళి నాయక్ బంధువులు, స్నేహితులు ద్వారా తనకు మురళి నాయక్ ఎప్పుడు తాను మరణించేటప్పుడు దేశ జెండా తన దేహంపై ఉండాలని అనేవారని, చివరకు మరణించే సమయంలో కూడా తన కజిన్కి 'అమ్మ జాగ్రత్త' అని మెసేజ్ చేసారన్న విషయం తెలిసి, తాను ఎంతో కలత చెందానన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పాకిస్తాన్ జరిపిన దాడుల్లో మృతి చెందిన సైనిక కుటుంబాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని హెరీం మంత్రివర్యులు వంగలపూడి అనిత అన్నారు. అనంతరం, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమరులైన భారత సైనికలకు పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి కలెక్టరాఫీసు కూడలి వరకు విద్యార్థులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, అమరులైన భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేసారు. కలెక్టరాఫీసు కూడలి వద్ద అమరలైన భారత సైనికుల ఫోటోలు వద్ద క్యాండిల్స్ పెట్టి, నివాళులు అర్పించి, మానవహారంగా ఏర్పడి, నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే అతిథి విజయ గజపతి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, తిరుమల మెడికవర్ ఎం.డి. కే.తిరుమల ప్రసాద్, విజయ నగరం డిఎస్పీ శ్రీనివాసరావు, పాలవలస యశస్వి, పలువురు పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నర్సింగు విద్యార్థులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హసీనా అనే మహిళకు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్ననగేష్ యాదవ్




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణానికి చెందిన హసీన అనే మహిళ ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరగా పరీక్షించిన వైద్యులు రక్తం ఎక్కించాలని సూచించారు,దీంతో పేషెంట్ తరుపు బంధువులు పామిడి అభయ బ్లడ్ డోనార్స్ వారిని సంప్రదించగా మామిడి పట్టణంలో ని గుప్తా కాలనీ దగ్గర నివాసం ఉంటున్నటువంటి సంస్థ సభ్యుడు నగేష్ యాదవ్ జిల్లా కేంద్రానికి వెళ్లి 350%ఎశ్రీ% తన రక్తాన్ని దానం చేసి ఔదర్యం చాటుకున్నారు

## నల్లపాటి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణం నందు లయన్స్ క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే అందుకుగాను ఉచిత కంటి ఆపరేషన్గా మెగా కంటి వైద్య శిబిరం 11-05-25 ఆదివారం వాసవికళ్యాణ మండపం నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంయు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి రాల నల్ల పాటి తిరుపతి నాయుడు, శంకర కంటి ఆసుపత్ర (బెంగళ్ళూరు) కంటి వైద్యనిపుకారాలు డాలల మనాక్షి, కం సంరక్షణ కొరకు ముందు బి (గత్తలు, నివారణం చర్యలు తెలియ జేశారు. బాక్టీరియ, వైరస్, ఫంగస్, సూక్ష్మక్రిములు నుంచి కళ్ళు సున్నితమైన అవయవాలు అయినందున జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ (టా శ్రీనివాసులు, క్లేజ్ ప్రధాన కార్యదళ్ళ పీసే జయరామ్ రావ్ మాట్లాడుతూ - కళ్ళు దేవుడు యొక్క అత్యంత విలువైన ఒక వరం అన్నారు ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అయవవాలు కళ్ళు అన్నారు కంటి చూపు బాగుంటం ద్వారానే అన్ని పనులు వారే చేసుకోగాలరని తెలిపారు, డా కంటి వైద్యానిపునిరాలు దా మసాక్షి కంటి చూపు మందగించిన 210 మందిని 7 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు, పాయం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘ వీర్ అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరం నందు లయన్స్ క్లబ్ అశ్వఃదు రఘువీర్, ఉపాదక్షేడో పాం ఏట (శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి పిశీ జయరామ్ రావ్, కోర షెకావళి, జిల్లా చైర్ పర్సన్ డా మురళి కృష్ణ మెంబర్షిప్ చైర్పర్సన దా%అ% శాంతి ప్రియ క్లబ్ డైరెక్టర్స్ గంగాశేఖర్, అపీసే కరద్ క్రియుండే షెకావళి, అటా నరేష్ కుమార్ క్రంపట్రా రాకేష్ "వాసవి కళ్యాణ మండపం ఉపాదక్షుడు నల్లయ్య శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనెజర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పందులను పట్టణ వెలుపల పెంచుకోవాలి - మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ మే 13 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పురపాలక సంఘం పరిధిలో నివసించు పందుల యజమానులతో ప్రభుత్వము ఉత్తర్వులు జీ.వో.ఆర్.నెం. 323 తేది: 26.04.2017 మేరకు బద్వేలు మునిసిపాలిటీలో పిగ్ మెనేస్ మానిటరింగ్ కమిటీ బద్వేల్ పురపాలక కార్యాలయంలోని సభాభవనం నందు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పందులను పట్టణ వెలుపల పెంచుకునే విధంగా స్థలం కేటాయిస్తామని సూచించగా అందుకు పందుల యజమానులు కూడా అంగీకరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి. గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ నాగభూషణం ,బద్వేల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు , టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ ,పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ జయరామిరెడ్డి, గాంధీనగర్ పీహెచ్ సి శరత్ చంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ రమణయ్య మరియు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇండ్ల వద్దే సీఎం రిలీఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



**మే 13,తిరుపతి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి)** వడమాలపేట మండలం కాయం హెచ్.డబ్లు నందు జి. భాగ్యలక్ష్మి కు రు. 1,32,941 /-కాయం గ్రామంలో నారాయణ రెడ్డి కు రు.74,670/-పూడి గ్రామం నందు శ్రీరాం జానకిరామయ్య కు రు.36,608 /- కదిరిమంగళం గ్రామం నందు పూడి దామోదరం కు రు. 1,00,322 /- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పంపిణీ చేశారు. తమ ఇంటి వద్దకే వచ్చి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందించారు ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువు గర్భాల ఆక్రమణలు తొలగించడంలో

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.







రోవర్లు పనిచేయటం లేదంటూ దాటవేత...

**శృంగవరపుకోట., ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. మండలంలోని కిల్తంపాలెం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 187/1లో 4 ఎకరాల 88 సెంట్లు విస్తీర్ణం గల పిల్లి వాని చెరువు, సర్వే నెంబర్ 163/1లో ఎకరా 90 సెంట్లు శివన్న చెరువు, సర్వేనెంబర్ 153 లో రెండెకరాల విస్తీర్ణం గల మొగలాయి చెరువు గర్భాలు ఆక్రమణలకు గురయ్యాయని చెరువు గర్భాల విస్తీర్ణం సర్వే ద్వారా గుర్తించి, హద్దులు నిర్ధారించి, ట్రంచ్ కటింగ్ ఏర్పాటు చేసి చెరువులను పరిరక్షించి ఆయకట్టు రైతులకు నీరు అందేలా చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదునకు పరిష్కారం చూపాలని జిల్లా అధికారుల నుండి వచ్చిన ఆదేశాలకు మండల రెవెన్యూ అధికారులు మీనవేషాలు లెక్కించారు. ఫిర్యాదుకు పరిష్కారం చూపుతామని ఫిర్యాదుదారునికి తెలిపి సర్వే చేసేందుకు శృంగవరపుకోట బేస్ స్టేషన్ రోవర్ పనిచేయటం లేదని దాటవేత ధోరణి అవలంబించారు. ఈ చెరువుల ఆక్రమణ పై గతంలోనూ పలువురు ఫిర్యాదులు చేసినప్పటికీ సర్వే చేయిస్తాం, ఆక్రమణల తొలగిస్తాం, చెరువు గర్భాలను స్వాధీనం చేసుకుంటాం అని ఏళ్ల తరబడి అధికారులు సాకులు చూపుతున్నారే తప్ప చెరువు గర్భాల ఆక్రమణలను తొలగించలేకపోవటం గమనార్హం.

**చెరువుల గర్భాలు ఆక్రమణలు వాస్తవం.**

**వీఆర్వో కృష్ణ, పంచాయతీ సర్వేయర్ మధు,**

ఫిర్యాదుదారుడు ఫిర్యాదులో తెలిపినట్లు మూడు చెరువుల గర్భాలు ఆక్రమణలకు గురైన మాట వాస్తవం. ఫిర్యాదుదారునికి ఆక్రమణలకు గురైన చెరువుల గర్భాలను చూపించడం జరిగింది రోవర్ పనిచేయకపోవటం వలన చెరువుల హద్దులు నిర్ధారించలేకపోయాము. చెరువు గర్భాల ఆక్రమణ తొలగింపునకు ఇరిగేషన్ శాఖ అధికారులు సహకారంతో చేపట్టగలము.

**ఉపాధి హామీ పనులు ద్వారా చెరువులకు ట్రంచ్ ఏర్పాటు చేయాలి.**

**ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ మండల అధ్యక్షులు ముత్యాల నాయుడు.**

మండలంలో చెరువు గర్భాల ఆక్రమణ రోజురోజుకు పెరుగుతుంది. పదేళ్లలో మండలంలో 60 శాతం మేర చెరువులు కనుమరుగయ్యాయి. జల వనరులు ఆక్రమణలకు గురైతే సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయి. అందువలన ఆక్రమణకు గురైన చెరువు గర్భాలను సర్వే చేసి, విస్తీర్ణం గుర్తించి, హద్దులను నిర్ధారించి, ఉపాధి హామీ పథకం నిధులతో ట్రంచ్ కటింగ్ ఏర్పాటు చేయాలి. చెరువుల ఆక్రమణల తొలగింపు పై అలసత్వం వహిస్తే ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆయకట్టు రైతులతో కలిసి ఆందోళన పోరాటాలు చేపడుతాం.

**ఆక్రమణదారులపై చర్యలు చేపడుతాం.**

**తాసిల్దార్ ఎం. అరుణకుమారి శృంగవరపుకోట.**

రోవర్ పని చేయకపోవడం వలన రెవెన్యూ సిబ్బంది హద్దులు నిర్ధారించలేకపోయారు. ఫిర్యాదుదారుడు కోరుకుంటే హద్దులను నిర్ధారిస్తాం గతధికారులు చెరువు గర్భాల ఆక్రమణల సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోయారో పరిశీలిస్తాం.

ట్రంచ్ కటింగ్ ఏర్పాటు చేయాలని జలవనరుల శాఖ అధికారులకు తెలియజేస్తాము.

రెవెన్యూ అధికారులతో కలిసి చెరువు గర్భాల ఆక్రమణలను పరిశీలిస్తున్న ఉత్తరాంధ్ర జిల్లాల చెరువులు పరిరక్షణ మండల అధ్యక్షులు ముత్యాల నాయుడు.

# భక్తి ప్రపత్తులతో విరుపాక్షి అమ్మవారికి పొంగళ్ళు.....






**మే 13,తిరుపతి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** విరుపాక్షి అమ్మవారికి పొంగల్లు పేట్టి అంబల్లు పోసి మొక్కులు చెల్లించుకున్నారు మహిళలు. పుంగనూరు నియోజకవర్గం కావేటి గారి పల్లి పంచాయతీ చెరువు ముందర పల్లి హరిజనవాడలో మంగళవారం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా గ్రామంలో వెలిసిన గంగమ్మలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మహిళలు డప్పుల దరువుల మధ్య పొంగళ్లను తీసుకొని గ్రామ దేవత అయిన ఇరుపాక్షమ్మ వద్దకు చేరుకొని అమ్మవారికి చిట్టి దీపాలు, చలివిడి ముద్దలు, బెల్లం ప్రసాదాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామదేవతకు పొంగళ్ళు పెట్టడం వలన సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం సమృద్ధిగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కిశోరి వికాసం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** బాలికలు, మహిళల ఉజ్వల్ భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతగానో దోహపదుతుందని రామలక్ష్మి పేర్కొన్నారు. పామిడి పట్టణంలో కిశోరి వికాసం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోరి బాలికలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్ వాడి సూపర్వైజర్ రామలక్ష్మి ముఖ్య అథితులుగా హజరై మాట్లాడారు. అడపిల్లల ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం పున:ప్రారంభం పునాది వేస్తుందన్నారు. ముఖ్యంగా బాలికలు ఎదుర్కొనే ఇబ్బందులు, బాల్య వివాహాల నివారణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడిమానేసిన పిల్లలను బడిలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్త ప్రేమకుమారి, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్‌కు ఘన సత్కారం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** కర్నూలు జిల్లాకు నూతన సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఛైర్మన్?గా ఎన్నిక్కైన వై. నాగేశ్వరరావు యాదవ్‌ను పామిడి టీడీపీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. మంగళవారం హిందూపురం నుంచి కర్నూల్ వెళ్తుండగా పామిడి హైవే నందు ఆయనను టీడీపీ నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ ను కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసులు రెడ్డి, వాల్మీకి సాధికార సమితి జిల్లా కార్యదర్శి సుంకప్ప, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ బంగారమ్మ తల్లి పండుగ..

-ఆకట్టుకున్న వేషధారణలు,
మహిళల కోలాట నృత్యాలు.







**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము** శృంగవరపుకోట మండలం , గోపాలపల్లి బంగారమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. బంగారమ్మ తల్లి సందర్భముగా వచ్చిన భక్తులు ముందుగా గ్రామంలోని గుడిలో బంగారమ్మ తల్లి పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకుని సంప్రదాయంగా పసుపు, కుంకుమలతో పాటు చీరలు, రవికెలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేషధారణలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. బంగారమ్మ తల్లి పురస్కరించుకుని ఆనవాయితీగా వస్తున్న ఈ వేషధారణలు గ్రామస్తులు వేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అలాగే గరగల నృత్యం, బిందెల నృత్యం, దేవతామూర్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అనుపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సై గంగరాజు ఆధ్వర్యంలో భ

## గిరిజన వృద్ధుడు ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుంటున్న అనంతగిరి ఎంపీ.డీ.వో కుమార్.



మే 13. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్. శంకర్ మారుమూల గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన ప్రజల ఆరోగ్య సమస్యలు అభివృద్ధి పనుల వివరాలు ప్రజల ద్వారా తెలుసుకునే భాగంలో మంగళవారం నాడు అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి కుమార్ మండల పర్యటన చేశారు కాశీపట్నం. చిలకలగేడ్డ. కొండిబ. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు యొక్క తీరును పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న వారిని పని ప్రదేశంలో కలిసి ఎంపీ.డీ.వో కుమార్ ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా కొండిబగ్రామంలో నివసిస్తున్న వృద్ధుడను నేరుగా కలిసి యోగక్షేమాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో చిన్నపాటి సమస్యలు ఉంటే నేరుగాకార్యాలయానికి వచ్చి ఫిర్యాదుల రూపంలో తెలియపరచాలని ఎంపీ.డీ.వో కోరారు.

## 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెతో మోడీకి వణుకు పుట్టాలి.

**శృంగవరపుకోట, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:**





శృంగవరపుకోట. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఈనెల 20వ తేదీన అన్ని కార్మిక సంఘాలతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెతో మోడీకి వణుకు పుట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్ అన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెలిపించాలని కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ అధ్యక్షతన నిర్వహించిన జీపు జాత మంగళవారం సాయంత్రం పట్టణంలోని దేవి కూడలికి చేరుకుంది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మె సందర్భముగా ఈనెల 20న పనిబందు చేయాలని, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి .శంకర్రావు, మెడికల్ రిప్రజెంట్స్ రాష్ట్ర సౌయుక్త కార్యదర్శి యు ఎస్ రవికుమార్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సుధా రాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బి సూర్యనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు చెలికాని ముత్యాలు, అంగన్వాడీలు, ఆశాలు, ఆటో కార్మికులు, మిడ్డే మీల్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ 10, గ్రేడ్ 12 సీబీఎస్ఈ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన ఎడిఫై స్కూల్ విద్యార్థులు

జిల్లా టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు

గ్రేడ్ 10,గ్రేడ్ 12 లోను 100శాతం ఉత్తీర్ణత





**మే 13,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి ఎడిఫై స్కూల్ విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. మంగళవారం విడుదలైన సి బి ఎస్ ఈ గ్రేడ్ 10 మరియు గ్రేడ్ 12 ఫలితాలలో నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి ప్రతిభ కనబరిచారు. సి బి ఎస్ ఇ గ్రేడ్ 10లో సాయి హర్ష్.జి 494/500 మార్కులు అలాగే సి బి ఎస్ ఇ గ్రేడ్ 12(పి సి ఎం)లో తేజస్.కే 482/500 మార్కులను సాధించి జిల్లా పరిధిలోనే మొదటి స్థానంలో నిలిచారు. ఈ నేపధ్యంలో ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ పెనుమాడు అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే రాబోయే కాలంలో విద్యాపరంగా మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను సిబ్బందిని కొనియాడారు

## మెట్రోలజీ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం



**గార్లదిన్నె మే 13 ప్రజా జ్యోతి న్యూస్** గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ నందుగల రైస్ మిల్లులో ప్రపంచ మెట్రాలజీ దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి లీగల్ మెట్రాలజీ అవగాహన సదస్సు కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్ మాట్లాడుతూ నూతన ప్యాకేజీ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని తూకాలలో ఎటువంటి అవకతవకలు చేయకూడదని సుధాకర్ కోరారు. పామిడి, కల్లూరు గ్రామాలలోని బియ్యం మిల్లులు, ఎరువుల దుకాణాల యజమానుల సంయుక్త అవగాహన సమావేశంలో ఆయన పైవిధంగా కోరారు. మంగళవారం కల్లూరు లో జరిగిన సమావేశం లో తూనికలు, కొలతలు, ప్యాకేజీ వస్తువులు "వినియోగదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు "అనే అంశం పై అయన మాట్లాడారు ఇందులో భాగంగా ఇన్స్పెక్టర్లు శంకర్, గౌస్, జిల్లా బియ్యం మిల్లుల సంఘం అధ్యక్షులు భాస్కర్ ప్రసంగించారు.

## మండల తెలుగుదేశం పార్టీ సమావేశానికి పార్టీ కార్యకర్తలు నాయకులు. హాజరు కావాలి.



**మే 14. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి లో 16. 17 తేదీలలో నిర్వహించు మండల తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశానికి అభిమానులు కార్యకర్తలు మండల నాయకులు హాజరుకావాలని పార్టీ సీనియర్ నాయకుడు సోవేరిసుబ్బారావు. ఒక ప్రకటనలో కోరారు. సమావేశానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శివేరి దొన్ను దొర హాజరవుతారని ఆరోజు పార్టీ కార్యకలాపాలపై మాట్లాడతారని విషయం గమనించి ప్రతి ఒక్కరు హాజరుకావాలని నాయకుడు సుబ్బారావు కోరారు.

# గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా చర్యలు చేపట్టాలి





**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** వంగర మండలంలో లక్ష్మీదేవిపేట, వంగర పోలీసు స్టేషన్ను మే 13న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించి, గ్రామంలో శాంతిభద్రతలను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వంగర మండలం లక్ష్మీదేవిపేట గ్రామాన్ని సందర్శించి, ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన వీధులను సందర్శించారు. 2012 సం.లో గ్రామంలో బీసీలు, ఎస్సీల మధ్య గొడవలకు గల ప్రధాన కారణాలను, గ్రామంలో ప్రస్తుత పరిస్థితి, న్యాయస్థానంలో కేసుల విచారణకు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలం దరూ శాంతియుతంగా మెలిగే విధంగా చూడాలన్నారు. తరచూ గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, శాంతి నెలకొనే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామంలో పోలీసు పికెట్ ను కొనసాగించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగే అంశాలు ఏమైనా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో ఎటువంటి అలసత్వం వద్దని, గ్రామంలో బీసీలు, ఎస్సీలు మధ్య గొడవలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. అనంతరం, వంగర పోలీసు స్టేషన్ను సందర్శించి, అధికారులతో సమావేశమై, శాంతిభద్రతల పరిరక్షణకు దిశా నిర్దేశం చేశారు. ంంంజిల్లా ఎస్పీ గారి వెంట చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు, రాజాంఈ రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, వంగ ఎస్సై షేక్ శంకర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి.. ఎంపీడీఓ



**ప్రజా జ్యోతి తుగ్గలి :** 2025-26 సం. నకు గాను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద తుగ్గలి మండలమునకు 14 యూనిట్లు మంజూరైనవని వాటికి అర్హులైన మైనార్టీలు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ మంగళవారం విలేకరులకు తెలిపారు.. ఏపీజీబీ జొన్నగిరి కి 4యూనిట్లు , ఏపీజీబీ పెరవలి కి 4 యూనిట్లు, ఏపీజీబీ తుగ్గలి కి 3, ఎస్బిఐ పెండేకల్ ఆర్ఎస్ నకు 3 యూనిట్లు చొప్పున... మొత్తం 14 యూనిట్లు మొత్తం యూనిట్ కాస్ట్ 30.5 లక్షలు మంజూరైనవని వారు తెలిపారు. ఏపిఓబీఎంఎంఎస్ నందు ఆన్లైన్ ద్వారా మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనవలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది: 25-5-2025 వరకు ఉంటుందని వారు తెలిపారు.

## మోడల్ డీఎస్సీ పరీక్ష ను సద్వినియోగం చేసుకోండి- గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం.




**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయం నందు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ గోడపత్రికల ను గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి చేతులమీ దుగా గోడపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు డిఎస్సీ అభ్యర్థుల కోసం ఈ నెల 24వ తేదీన మన గుంతకల్లు నందు మోడల్ డీఎస్సీని నిర్వహించడం చాలా గర్వకారణమని అభ్యర్థులందరూ ఈ సదాకాశాన్ని వినియోగించు కొని పోటీ పరీక్షలలో విజేతలై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీ రాయడానికి ఇలాంటి మోడల్ పరీక్షలు రాయడం ఎంతగానో ఉపయోగపడతాయని, అభ్యర్థులందరికీ శుభాకాంక్ష లను తెలుపుతూ ఈ మోడల్ పరీక్ష నందు అభ్యర్థులు పాల్గొని తమ ప్రతిభను నైపుణ్యాన్ని చాటి చెప్పడం వలన భవిష్యత్ జరగబోయే మెగా డీఎస్సీ నందు సులువు గా ఉద్యోగాన్ని పొందవచ్చు ను అని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతని దృష్టిలో ఉంచుకొని ఈ మెగా డీఎస్సీని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి రాయల్ రంగ మాట్లాడుతూ మా సంస్థ నిర్వహించే ఈ మోడల్ డీఎస్సీను అభ్యర్థు లంతా సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో జరిగిపోయే డీఎస్సీ ఉద్యోగాలకు ఎంతగా నో దోహదపడుతుందని, అనేక పోటీ పరీక్షలకు తయారుచేసిన మేధావులు ప్రొఫెసర్ చేత ఈ మోడల్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని తయారు చేయించడం జరిగిందని, మోడల్ పరీక్షలో మొదటి 10 ర్యాంకులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేయబడతాయని తెలిపారు.మోడల్ పరీక్ మరిన్ని వివరాల కొరకు నెంబర్ కు ఫోన్ 9885262354 చేయగలరని తెలిపారు.

## పార్టీకి తీరని లోటు దయా బాబు మరణం...

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు...



**బాపట్ల మే 13 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పార్లమెంటు ప్రదాన కార్యదర్శి తానికొండ దయాబాబు ఆకస్మిక మరణ%శీ% పట్ల బాపట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు లలో ఆవేదన కలగజేసింది దయా బాబు పార్థివ దేహానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బాపట్ల బౌడ చైర్మన్ సలగల రాజశేఖర్ బాపట్ల జనసేన సమన్వయకర్త శివన్నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు అందరికీ దయా బాబు ఆకస్మిక మరణం ఆవేదన కలిగే చేసిందని తెలిపారు దయా బాబు లేని లోటు పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ దయా బాబు మంచి వాక్యాతుర్యమే కాకుండా నాయకులతోనూ కార్యకర్తలతోనూ తన మంచితనంతో అందరిని సమన్వయ పరుస్తూ పనిచేసేవారని చెప్పారు అతని మరణం జీర్ణించుకోలేకపోతున్నామని ఆనంద్ బాబు తెలిపారు అనంతరం దయా బాబు పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అభిమాన నాయకుడికి స్వాగతం పలకడానికి ముమ్మర ఏర్పాట్లు నామా.సురేంద్ర కుమార్




**తాళ్లపూడి మండలం, మే 13, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కె. ఎస్. జవహర్ ను నియమించిన సందర్భంగా చైర్మన్ హోదాలో మొట్ట మొదటిసారిగా కొవ్వూరు నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సాయంత్రం 4 గంటలకు కాపవరం జంక్షన్ నుండి కొవ్వూరు వరకు జవహర్ కు స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా తెలుగుదేశం యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తాళ్లపూడి మండలంలోని ప్రతి గ్రామం నుండి అలాగే కొవ్వూరు నియోజకవర్గం గురించి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ ర్యాలీ ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరి రాంబాబు, కొప్పాక నరసయ్య, మల్లిపూడి రాంబాబు, కొప్పాక పోసియ్య, పెంటా సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ గా ఎన్నికైన వెంకట శివుడు యాదవ్ ను ఘనంగా సన్మానించిన టిడిపి మైనార్టీ నాయకులు




**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్గా నియమించినందుకు మంగళవారం గుంతకల్లు టిడిపి పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు గుత్తి నందు వెంకట శివుడు యాదవ్ స్వగృహమునకు వెళ్లి ఆయనకు శాలువాలు పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేయ డం జరిగినది.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గుజరి మహమ్మద్ ఖాజా, టెంకాయల యూసుఫ్, కే.వలీ భాషా,షేక్ ఫజులు,పప్పూరు మహబూబ్ బాషా,శిల్పి భాషా,వి.రహమతుల్లా, కార్పెంటర్ వలి మరియు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను మర్యాద పూర్వకంగా కలిసిన.. వైసీపీ నాయకులు ముక్కెల్ల గిడ్డయ్య



**ప్రజా జ్యోతి తుగ్గలి :** నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డిని హైదరాబాదులోని వారిని వారినివాసంలో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం ముక్కెళ్ళ కు చెందిన వైసిపి నాయకులు గిడ్డయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసే నాయకుడికి, కార్యకర్తలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని వారు తెలిపారు. అదేవిధంగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తకు వైస్ జగన్ వారి వెంట ఉంటారన్న భరోసా ను ఇవ్వడం జరిగిందని ముక్కెల్ల గిడ్డయ్య తెలిపారు.

## బ్రిటిష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న

**ఆనాడు చెప్పాం ఈనాడు చేసాం బీసీ సభా వేదిక నిర్మించి మీ ముందుకు వచ్చాం.**

**ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**వీరులపాడు, మే 13, ప్రజాజ్యోతి** వీరులపాడు మండల పరిధిలోని జుజ్జూరు గ్రామం నందు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, వడ్డే ఓబన్న విగ్రహ దాత తమ్మిశెట్టి రాంబాబు, వడ్డెర సంఘ నాయకులు మరియు కూటమి నేతలతో కలసి వడ్డే ఓబన్న నూతన విగ్రహావిష్కరణ మరియు బిసి సభా వేదికను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన దిశాలి వడ్డే ఓబన్నగారని.రేనాటి గడ్డపైన అలనాడు బ్రిటిష్ వారి పైన వీరోచిత పోరాటం చేసి నాటి బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన గొప్ప యోధుడు, తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న ఆంగ్లేయుల పాలిట సింహ స్వప్నం ఓబన్న.ముఖ్యంగా అధిక పన్నుల వసూళ్లకు వ్యతిరేకంగా మరియు రైతుల హక్కుల కోసం పోరాడిన పోరాట దిగ్గజం వడ్డే ఓబన్నని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు. ఎన్నికల ముందు బీసీ కాలనీ నందు చర్చలు జరపడానికి పెద్దలందరూ చర్చించుకోవడానికి ఆనాడు సభ వేదిక లేదని కోరగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన పది మాసాల కాలంలోనే బీసీ కాలనీ నందు సభా వేదికను నిర్మాణం చేసి ఈరోజు మీ అందరితో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కళాశాలలో అగ్ని వీరుడికి ఘన నివాళి




**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ త్యాగం చిరస్మరణీయమై నదని వక్తలు అన్నారు. గుంతకల్లు లోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో మంగళవారం వీర జవాన్ మురళి నాయక్ కు కళాశాల డైరెక్టర్ శ్రీ పి .గోపాల్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు,ఎన్ సీ సీ ఆఫీసర్ లెఫ్టినెంట్ జి. ప్రకాష్,అధ్యాపకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.కళాశాల డైరెక్టర్ పి గోపాల్ మాట్లాడుతూ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరువలేనిది అన్నారు.ఆపరేషన్ సింధూర్ లో దేశ రక్షణలో తన ప్రాణాల ను ఫణంగా పెట్టిన మురళి నాయక్ త్యాగం మన దేశం ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుం ది అన్నారు.దేశం కోసం ఆయన వీరమరణం పొందారని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఆయన దేశభక్తి ,ధైర్యము,త్యాగం భారతీయ యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య,డి.వెంకటేశ్వర్లు, కృష్ణానంద, వెంకటసుబ్బమ్మ, సుభాషిణి,సువర్ణ,అమీర్, మహేష్,ఎన్ సీ సీ క్యాడేట్స్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద, యుద్ధ సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ డ్రిల్



**కంచికచర్ల, మే 13 - ప్రజాజ్యోతి** కంచికచర్ల పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం మధ్యన అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, యుద్ధం సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు ప్రదర్శన ద్వారా వివరించారు.కంచికచర్ల అగ్నిమాపక శాఖ అధికారి శివారెడ్డి, కంచికచర్ల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బోనగిరి రాజు, కంచికచర్ల మండలం ఇంచార్జ్ తహశీల్దార్ మానస ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ లీక్ అయి నిప్పు వస్తే ఎలా ఆర్పాలి, ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎలా రక్షించాలి, గాయపడిన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు ఎలా తరలించాలి అనే విషయాలు ప్రదర్శన ద్వారా వీరు ప్రజలకు వివరించారు. ఇంచార్జ్ తహశీల్దార్ మానస మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే ఎలా చర్యలు తీసుకోవాల్సిన విషయాన్ని ఆ శాఖ అధికారి శివారెడ్డి ప్రదర్శనలు ద్వారా ప్రజలకు వివరించారని మానస తెలిపారు.శాంతి భద్రతలకు భంగం వాటిలితే తీసుకోవాల్సిన చర్యలు దానికి ప్రజల నుంచి సహకారం గురించి సబ్ ఇన్స్పెక్టర్ బోనగిరి రాజు వివరించారని.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరిగిన లేదా ఎటువంటి సంఘటనలు జరిగిన ధైర్యంగా ఎదుర్కోవాలని ఇంచార్జ్ తహసిల్దార్ వేమూరి మానస అన్నారు.

## నారా లోకేష్ పర్యటన సందర్బంగా సబా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** ఈ నెల 15 వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పర్యటన సందర్బంగా మంగళవారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తో కలిసి గుత్తి పట్టణం నందు మాసినేని స్కూల్ ఎదురుగ ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లు అన్ని పక్కాగా ఉండాలని గుత్తి నాయకులు దగ్గర ఉండి చూసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ,మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

%జుఅస

## ప్రధానిపై, సైనికులపై దైవబలం మెండుగా ఉండాలని ప్రార్థించాం - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.



**మే 13,తిరుపతి జిల్లా ప్రతినిధి ,( ప్రజా జ్యోతి)** తిరుపతి: ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ కు గుణపాఠం నేర్పిన సైనికులకు, దేశాన్ని ఏకతాటిపై నిలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదికి తిరుత్తుణి సుబ్రమణ్య స్వామి ఆశీశ్శీలు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సైనికులకు, దేశ నాయకత్వానికి దైవబలం తోడుగా ఉండాలని షష్ఠ షణ్ముక ఆలయాల్లో పూజలు చేయాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించడంతో తిరుత్తుణి సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గాంలో 26మంది యాత్రికులను ఉగ్రవాదులు హతమార్చిన తీరు పవన్ కళ్యాణ్ ను కలిచి వేసిందన్నారు. ఆయుధసంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం సైనికులకు ఉన్నా దైవబలం ఉండాలనే సంకల్పంతో షష్ఠ షణ్ముక ఆలయాల్లో జనసేన ప్రజాప్రతి నిధులు మంగళవారం పూజలు నిర్వహించి ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సైనికులతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దైవబలం మెండుగా ఉండాలని తిరుత్తుణి సుబ్రమణ్య స్వామిని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు. దేశరక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకునే నిర్ణయాలను జనసేన బలపరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతినేని వెంకటేశ్వర రావు, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ యుగంధర్, వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ బాలసుబ్రమణ్యం, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్ర, జనసేన కార్పోరేటర్లు ఎస్కే బాబు, సికే రేవతి, దూది కుమారి, పొన్నాల చంద్ర, కుడితి సుబ్రమణ్యం, వరికుంట్ల నారాయణ, తిరుత్తుణి వేణుగోపాల్, దూది శివ కుమార్, యాదవ కృష్ణా, సికె రవి, రాజా రెడ్డి, హరిశంకర్, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, ఆకుల వనజ, బాబ్జి, లక్ష్మి, సుమన్ బాబు, రమేష్, శిరీష, రాధా, ఆనంద్, కెఎంకే కుమార్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, పగడాల మురళీ, రాజేష్ యాదవ్, సుధాకర్, నగరి పిఓసి మెరుపుల మహేష్త, లక్ష్మీపతి, మునస్వామి, రాజేష్ ఆచ్చారి, మాధవరావు, పవన్, బాలు, సుజిత్, ముఖేష్, బాలాజీ, జానకిరామ్, ఉదయ్, భాషా, తదితరులు పాల్గొన్నారు.

## 104 ద్వారా ఉచిత వైద్య సేవలు.... వైద్యాధికారి డాక్టర్.కార్తీక్



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని మంగళవారం మారెళ్ల గ్రామంలో 104 ఉచిత వైద్య మెడికల్ క్యాంప్ ద్వారా తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 104వైద్యాధికారి డాక్టర్.కార్తీక్ ప్రజలకు ఉచిత వైద్యం అందించారు.రోగులకు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ మేరకు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు వేసవి తాపం ఎక్కువగా ఉండటం వల్ల,చిన్నపిల్లలు, వృద్ధులు వడగాలులకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాజేంద్ర,శ్రీ దేవి, ఆశా కార్యకర్తలు మనోజ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం....

### టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ శాసనసభ్యులు కె.యి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆద్వర్యంలో స్థానిక గ్రామ టీడీపీ నాయకులు గ్రామ సర్పంచ్ ఓబులేసు,మాజీ ఎంపీపీ గురు స్వామి,బాలన్న,లక్ష్మణ్ స్వామి,మిద్దె వెంకటేశ్వర్లు,మిద్దె రవికుమార్,సంఘాల కృష్ణ,ఏ. రంగస్వామి సమక్షంలో బుధవారం కర్నూలు సుశీల నేత్రాలయ వారి సౌజన్యంతో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు .ఉదయం 9 నుంచి 5 గంటల వరకు కంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని,చుట్టుపక్కన్న ఉన్న గ్రామా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి





**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, రిపోర్టర్ : సురేంద్ర** సిఐటియు జిపు జాత దేవి బొమ్మ జంక్షన్ వద్దకు వచ్చింది ముందుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గేటు దగ్గర నుండి పూలు జల్లుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు అంగన్వాడి ఆశ వెడ్డింగ్ శానిటేషన్ వర్కర్స్ ఈ జీవి కార్యక్రమానికి అధ్యక్షత సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చింది దాని వలన కార్మికులు సంఘం పెట్టుకునే హక్కుని సమ్మె చేసే హక్కుని యజమానితో బారసారాలు లాడే హక్కుని కోల్పోతారు అలాగే కార్మికుడు జాయిన్ అయ్యే టైంలో మొదటే ఫిక్సెడు టర్న్ ఎంప్లాయిస్ గా అంగీకారం పత్రం రాసి యజమానికి ఇవ్వాలి ఇలా కార్మికులు బ్రిటిష్ కాలము నుండి పోరాడి సాధించుకున్నటువంటి ముఖ్యమైన నలభై నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసి కారులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోళ్లు తీసుకొచ్చింది కేంద్రంలో మోడీ ప్రభుత్వం అందుకనే ఎనిమిది గంటల పంచాయినాన్ని కోల్పోతారు అందుకని పని గంటలు కనీస వేతనం ఉద్యోగ భద్రత కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కంటిన్జెన్సీ డైలీ వేసి స్కీమ్ వర్కర్ల పద్ధతిలో శ్రమ దోపిడీ జరుగుతుంది ఈ దోపిడీ నుంచి కార్మిక వర్గాన్ని రక్షించడమే ఈ సమ్మె యొక్క ముఖ్య ఉద్దేశం మెడికల్ రిప్రజెంట్ రాష్ట్ర కౌన్సిల్ అధ్యక్షులు యూఎస్ రవికుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారులకు వచ్చిన నాటనుండి రైతు వ్యతిరేకి విధానాలు అమలు చేస్తూ రైతన్నను భూమి నుంచి దూరం చేయాలని కుట్రల పండుతుంది అందులో భాగమే వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేయాలని విశ్వ ప్రయత్నాలు చేసింది బిజెపి ప్రభుత్వం ఆ మూడు నెలల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నడు బొడ్డున ఏడాదిన్నర పాటూ పెద్ద పోరు బాట నడిచింది ఆ పోరు బాటలో సుమారు 773 మంది రైతన్నలను అతి దారుణంగా కేంద్ర ప్రభుత్వం తమ పోలీస్ మంది బలాన్ని పెట్టి పోట్టను పెట్టుకుంది

రైతులకు సోమనాథన్ కమిటీ సిఫారసులు ప్రకారం రైతులు పండించే పంటకు సీటు ప్లస్ 50 ప్రకారం మతద్దర ఇవ్వాలి రైతుల పండించే పంట ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల ఆదుకోవాలి రైతుల పండించే పంటగా నిలవ చేసుకునేందుకు టోల్డ్ కోరేజులు ఏర్పాటు చేయాలి అని అన్నారు

సిఐటియు జిల్లా అధ్యక్షులు పి శంకర్రావు మాట్లాడుతూ 1991 నుంచి అమలవుతున్న సరళీకరణ విధానాల వలన కార్మికులు నిజమేతనానికి దూరమయ్యారు ఉద్యోగ భద్రత లేకుండా పోయారు ఇప్పటికే ఈ విధానాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంకా వేగవంతం చేస్తుంది ఈ పాలక ప్రభుత్వ విధానాల వలన అనేక పరిశ్రమలు మూతపడ్డాయి కొత్త పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయారు మోడీ అధికారంలోకి రావడం కోసం 2014 ఎన్నికల్లో నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని రైతన్నలు పండించే పంటలకు స్వాముల దగ్గర కమిటీ సిఫార్సులు అమలు చేస్తాం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇస్తాం అని చెప్పి గద్దెనెక్కి ఈరోజు రైతులను కార్మికులను నిరుద్యోగ యువతీ యువకులను ప్రజలను మోసం చేస్తుంది కేంద్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి బి సుధారాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధానాల వలన స్కీం వర్కర్లు పూర్తిగా నష్టపోతున్నారు శ్రమదోపిడి గురవుతున్నారు కట్టు బానిసలుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్నారు వీరికి కనీస వేతనాలు ఉండవు ఉద్యోగ భద్రత ఉండదు పిఎఫ్ ఈఎస్ఐ ఉండదు. గ్రాడ్యుటి ఉండదు ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఉండవు ఓ మాటల్లో చెప్పాలంటే స్కీం వర్కర్లందరూ కట్టు బానిసలు గా పనిచేస్తున్నారు, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ పై తెలిపిన వన్నీ అమలు చేయాలనీ మే 20వ తేదీన జరిగే సమ్మె లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు

# ఎస్సీ కార్పొరేషన్ లోన్ల దరఖాస్తుకు గడువు పొడిగించాలి

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కొర్రపాటి వీరస్వామి.



**పోడూరు మే 13 ప్రజాజ్యోతి న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ల లోన్లను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడానికి ఇంకా గడువును పొడిగించాలని డిమాండ్ చేస్తున్నామని పోడూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు, కొర్రపాటి వీరస్వామి అన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత 11 నెలల్లో అన్ని కార్పొరేషన్లకు లోన్లను ప్రకటించి ఎంపిక చేయడం జరిగిందని, అయితే ఎస్సీ కార్పొరేషన్ లోన్లను ప్రకటించి ఏప్రిల్ నెల 20వ తారీకు నుంచి మే నెల పదవ తరగతి వరకు ఎస్సీలు ఎస్సీ కార్పొరేషన్ లోన్ల కొర దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారని, ఈ ప్రకటనను నమ్మిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు మే నెల పదవ తారీకు వరకు గడువు ఉందిలే అని లోన్ల దరఖాస్తు చేసుకోవడానికి వెళితే వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా ఆన్లైన్ చేసే వారు మే నెల ఏడవ తారీకు నుంచి లోన్లకు దరఖాస్తు చేసుకునే సైట్ ఆగిపోయిందనే చేదు వార్త చెప్పడంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళని కూటమి ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందనే భావనలో నేడు ఎస్సీ సామాజిక వర్గం ఉందని, ఇది కూటమి ప్రభుత్వానికి తగదని అన్నారు. కాబట్టి ఎస్సీలు ఎస్సీ కార్పొరేషన్ లోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవడానికి మరలా తేదీలను ప్రకటించాలని లేనియెడల కూటమి ప్రభుత్వ వైఖరి ఎస్సీ సామాజిక వర్గం పట్ల ద్వంద వైఖరి కలిగి ఉందనే నిర్ణయానికి ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు రావాల్సి వస్తుందని అన్నారు.అదేవిధంగా లోన్ల సబ్సిడీ విషయంలో కూడా ఎస్సీలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఓసీలకు బీసీలకు 50% సబ్సిడీని ప్రకటించి బడుగు బలహీనవర్గాలు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి 30% సబ్సిడీని కేటాయించడం దారుణమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గలీగల్ సెల్ అధ్యక్షులు వడ్లపాటి ఆనందరాజు,వద్దుపర్రు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వడ్లపాటి సురేష్,ముమ్మిడివరపు ఆంజనేయులు,చుట్టుగుళ్ల జయరాజు,యూత్ మండల ప్రెసిడెంట్ దిగుమర్తినాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పీతల సుజాతకు శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ భారతి భాస్కరరావు.



**వీరవాసరం మే 13 ప్రజాజ్యోతి న్యూస్ :** రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలు తర్వాత టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులను గుర్తించి, వారు చేసిన సేవలకు గాను నామినేటెడ్ పదవులు ఇస్తూ గౌరవిస్తుంది.దానిలో భాగంగా మాజీ మంత్రి, పీతల సుజాత ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమించారు దీంతో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పీతల సుజాతను వారి స్వగృహము నందు కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పీతల సుజాతకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాయకుదురు సర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు, మాజీ సర్పంచ్ చిక్కాల రాజు, వెంపళ్ళ నరసింహమూర్తి,రాంబాబు,ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్, జెడ్ పి పి గుండా జయ ప్రకాష్ నాయుడు,నేతల సుందర్రాజు, మాజీ ఏఎంసీ నెంబర్ రమేష్,తదితరులు ఉన్నారు.

## దయా బాబు అన్న మరణం తీరని లోటు...



**బాపట్ల మే 13 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** నమ్మిన పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పార్టీ పిలుపు మేరకు అనునిత్యం పోరాడే పసుపు సైనికుడు తానికొండ దయా బాబు అన్న మృతి నన్ను తీవ్రంగా కలిసి వేసిందని మాజీ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ నాగభూషణకుమారి తెలిపారు అనంతరం బాపట్ల చెంగల్రాయ్ తోటలో ఉన్న దయా బాబు నివాసంలో సోమవారం ఆయన ప్రార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గొప్పనేతగా అంచెలంచెలుగా ఎదిగిన దయా బాబు అన్న తెలుగుదేశం పార్టీ కి తీరనిలోటని కుమారి చెప్పారు ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తూ మమ్ములను ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసేలా స్ఫూర్తినిచ్చిన వ్యక్తి అని తెలియజేశారు

## 19 మంది లబ్ధిదారులకు 8,52,178 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మే 13 (ప్రజా జ్యోతి):** మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన 19 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఇది 14వ విడత 8,52,178 విలువ గల సీ.ఎం. ఆర్.ఫ్ అందిస్తున్నామని,ఇప్పటి వరకు మొత్తం కోటి 63 లక్షల రూపాయలు సీఎంఆర్ చెక్కులు అందించమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత సాయం మన నియోజకవర్గం లోని నిరుపేద ప్రజలకు అందిందని తెలియజేశారు. కాబట్టి తెలుగుదేశం పార్టీకి పెద్దాయన నారా చంద్రబాబునాయుడుకి మనమంతా రుణపడి ఉండాలని తెలిపారు. లబ్ధిదారులు సీఎం చంద్రబాబుకి, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, టిడిపి లీడర్ సెల్లు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బిఎస్ కృష్ణారెడ్డి, తలారి.మస్తానప్ప, టిడిపి జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు,ఆమ్లెట్ మస్తాన్, పాల మల్లికార్జున మరియు టిడిపి గుంతకల్లు పట్టణ గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన జవహర్



**తాళ్లపూడి మండలం,మే13, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలియజేశారు మంగళవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన నేను ఈ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతికి చంద్రబాబు నాయుడు కంటున్న కలలు, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయటం జరుగుతుందని ప్రధానంగా ఈ రాష్ట్రంలో వివక్షత లేని రాజ్య స్థాపన కోసం ఆత్మ గౌరవంతో కూడిన రాజ్యం రావాలని ఆత్మ గౌరవంతో కూడిన సమాజం కావాలని పూర్తిగా కోరుకుంటున్న సందర్భంలో నా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని జవహర్ తెలిపారు ఆయన వెంట వారితనయుడు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుకొత్తపల్లి ఆశిష్ లాల్ ఉన్నారు

## కిశోర బాలికలకు ఫోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు.



**పోదూరు మే 13 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు ప్రాజెక్టు, పోదూరు మండలంలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని కిశోర బాలికలకు నాలుగవ రోజు వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కిశోర వికాసం అనే కార్యక్రమాన్ని సెక్టార్ సూపర్వైజర్ కె మోహనరాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగించారు.కార్యక్రమంలో భాగంగా హాజరైన కిశోర బాలికలకు బాలల హక్కుల రక్షణ పోక్షో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ మోహన రాణి మాట్లాడుతూ, ఫోక్సు కేసు అంటే లైంగిక వేధింపుల నుండి పిల్లలను రక్షించే చట్టంఅని అన్నారు. ఈ చట్టం 2012లో ఆమోదించబడిందని ఈ చట్టం ద్వారా పిల్లలపై లైంగిక నేరాలకు సంబంధించి కఠినమైన శిక్షలు అమలు చేస్తారని తెలియజేశారు. అంతేకాకుండా ఈ చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించేలా రూపొందించబడిందని ఒకవేళ పిల్లలపై లైంగిక వేధింపులు జరిగే ఆ నేరానికి సంబంధించి ఫిర్యాదు చేస్తే అది ఫోక్తో చట్టం కింద నమోదైన కేసుగా పరిగణించబడుతుందని అన్నారు.అమాయకు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే దుర్మార్గులకు ఇలాంటి చట్టం ద్వారా బుద్ధి చెప్పవచ్చునని తెలియజేశారు మరీ ముఖ్యంగా ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం ఫోక్సో చట్టాన్ని రూపొందించి వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించే వారికి ముప్పు వాటిల్లేలా ఈ చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు,ఏడబ్ల్యూడబ్ల్యూలు, ఎమ్మెస్కేలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు

**జగిత్యాల :** మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా తోపాటు జైలు తప్పదని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి పట్టణంలోని గోవింద పల్లె చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఛత్తీస్గఢ్‌రాష్ట్రానికి చెందినబసంత్ ఠాకూర్ (29) అను వ్యక్తి 550 ఎంజీ/100 ఎంఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా ,అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచాగ అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించారు.ఈసంధర్భంగాట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని ఎస్ ఐ సూచించారు

## సీబీఎస్ఈ టెన్త్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా 42 లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సీబీఎస్సీ10, 12 తరగతుల ఫలితాలు మంగళవారం (మే 13) విడుదలయ్యాయి. ఈ రోజు ఉదయం తొలుత 12వ తరగతి ఫలితాలు విడుదల చేసిన బోర్డు.. 2 గంటల తర్వాత పదో తరగతి ఫలితాలు కూడా వెల్లడించింది. బోర్డు మంగళవారం ఈ రిజల్ట్స్ ప్రకటించింది. పరీక్షలకు హాజరైన విద్యార్థులు సీబీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ ఇఎబవతీవబబీశ్రీబిబ.నితిఇ.తిని, ఇఎబవ.ఐనీల.తిని, తీవబబీశ్రీబిబ.ఇఎబవ.నితిఇ.తినిల ద్వారా తమ ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 2024-25 విద్యాసంవత్సరానికి 10వ తరగతి బోర్డు పరీక్షలకు దేశ వ్యాప్తంగా 2,371,939 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,221,636 మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే మొత్తం 93.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది 2024 కంటే 0.06 శాతం ఎక్కువ అని సీబీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. 1.99 లక్షలకు పైగా అభ్యర్థులు 90 శాతానికి పైగా స్కోరు సాధించగా, 45 వేలకు పైగా అభ్యర్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించారు. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 18 మధ్య ఈ పరీక్షలు జరిగాయి.సీబీఎస్సీ 10వ తరగతి ఫలితాల్లో త్రివేండ్రం 99.79 శాతం ఉత్తీర్ణతతో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసింది.

# ఈటల చరిత్ర అందరికి తెలిసిందే

**జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా..**

**జగ్గారెడ్డి పై ఆరోపణలపై రెండు రోజులు సమయం ఇస్తున్నాం చర్చకు సిద్ధం కావాలి**

**సంగారెడ్డి కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ సవాల్**

**సంగారెడ్డి :** మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, సంగా రెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి విషయంలో అదేవిధంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమయంలో జరిగిన యుద్ధం వాతావరణంపై వివరించడం జరిగిందన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రంగా తీవిమర్శించడం జరిగిందని తెలిపారు. దానిని ఖండించిన తమ నాయకుడు జగ్గారెడ్డి పై కొంతమంది ఈటెల రాజేందర్ చెంచాలు అవగాహన రైతంగా ఇస్తానుసారంగా మాట్లాడడం సరికాదని తెలిపారు. జగ్గారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి స్థాయికి తగదని వివరించారు. జగ్గారెడ్డి చేస్తున్న ప్రజాసేవ జిల్లాలోని కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. ఈటల రాజేందర్ కమ్యూనిస్టు సిద్ధాంతాలతో రాజకీయాల్లో వచ్చిన ఆయన పార్టీలు ఎందుకు మారడం జరిగిందో బహిరంగంగా చెప్పాలని తెలిపారు. అదే మాదిరిగా టిఆర్ఎస్ పార్టీలో ఆయనని కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని వివరించారు. ఈ విషయం తమ నాయకుడు జగ్గారెడ్డి పై విమర్శలు చేస్తున్న చెంచాలకు తెలియదా అని ప్రశ్నించారు. తన అక్రమార్జన లను కాపాడుకోవడానికి కోసమే ఈటల రాజకీయాలు చేస్తున్నారని అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. నిరుపేదల రైతుల భూములను కాజేసిన చరిత్ర ఈటెలదని తెలిపారు. బిజెపి పార్టీలో ఆయనకు సరైన గుర్తింపు లేకపోవడంతో తన ఉనికిని కాపాడడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మొదట తమ నేత జగ్గారెడ్డి పై విమర్శలు మొదట ఈటల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈటల కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తమ నాయకుడు జగ్గారెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నాడని తెలిపారు. డబ్బుల కోసం, అధికారం కోసం అని ఎప్పుడు పాకలాడలేదని వివరించారు. నిరుపేదల కోసం ఆయన జీవితాన్ని దారబోస్తున్నారని తెలిపారు. అప్పులు చేసి మరి ప్రజలకు సేవ చేస్తున్నారని సంగతి ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. అలాంటి నాయకుని పై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈటెల చెంచాలు చేసిన ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మీ నాయకుడు ఈటల రాజేందర్ ను తీసుకొని వస్తే పటాన్ చెరు లో అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు తమ సిద్ధమని తెలిపారు. జగ్గారెడ్డి పై ఆరోపణలు చేసిన రాజేందర్ చెంచాలకు రెండు రోజులు సమయం ఇస్తామని చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలకు సేవలు అందించిన జగ్గారెడ్డిని విమర్శించే ముందు మీ స్థాయిని ఒక్కసారి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, నాయకులు అక్కలి శ్రీనివాస్, జగన్, రామ్ రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు



# తడిచిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**మెట్ పల్లి/ఇబ్రహీం పట్నం :** ప్రభుత్వ తడిచిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం జరుగుతోందని దీని పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంట కోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయడం లేదని అధికారులకు ప్రశ్నించారు.అధికారులు ఆగమేఘాల మీద కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఇప్పటివరకు ధాన్యం కుప్పల వైపు అధికారులు ఎందుకు కన్నెత్తి కూడా చూడలేదని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడా పూర్తి స్థాయిలో కొనుగోలు జరగడం లేదని విమర్శించారు. సాయంత్రం సమయంలో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు పెడుతున్నారని, మరో 15 రోజుల్లో వర్షాలు పడుతాయని, అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని అధికారులకు ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వరి ధాన్య కొనుగోల్లు వేగవంతం చేయాలని, తడిచిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే సంజయ్ జగిత్యాల జిల్లా డిసిఓ మనోజ్ తో ఫోన్ లో మాట్లాడారు దీంతో కొనుగోలు వేగవంతం చేస్తామని డిసివో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, రైతులు,వారి కొనుగోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుట్కా తయారీలో వాడేవి ఇవే.. తింటే డైరెక్ట్‌గా నిత్య నరకానికే !!



గుట్కా, ఖైనీ తినే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అదే స్థాయిలో అనారోగ్యానికి గరవుతున్న వారు సైతం పెరుగుతోన్నారు. వీటిలో వాడే పదార్థాలు సైతం ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అంతేకాదు..వివిధ రకాల క్యాన్సర్ల బారిన పడుతోన్న వారి సంఖ్య భారీగా పెరిగింది.దేశవ్యాప్తంగా పాన్ పరాగ్, గుట్కా, ఖైనీ తినే వారి సంఖ్య రోజూ రోజుకు పెరుగుతోంది. మరి ముఖ్యంగా ఉత్తర భారతంలో వీటిని వినియోగించే వారి సంఖ్య అత్యధికంగా ఉంది. ఈ ఉత్పత్తులు వివిధ రకాల పదార్థాలతో తయారు చేస్తారు. ఇవి రుచి, సుగంధంతోపాటు మత్తును సైతం కలిగిస్తాయి. అయితే ఈ ఉత్పత్తులు.. ఆరోగ్యానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వీటిని వేటితో తయారు చేస్తారంటే..సాధారణ పదార్థాలురజనీగందా, పాన్ పరాగ్‌తోపాటు ఖైనీ వంటి ఉత్పత్తులు ప్రధానంగా పొగాతో తయారు చేస్తారు. వీటి రుచితోపాటు ఆకర్షణ కోసం అనేక పదార్థాలు కలుపుతారు. ఈ ఉత్పత్తులు బ్రాండ్‌ను బట్టి కొంత భిన్నంగా ఉన్నప్పటికీ.. వీటిలో ఉపయోగించే పదార్థాలు మాత్రం ..పొగాకు (టొబాకో) ఈ ఉత్పత్తులలో ప్రధానంగా పొగాకు ఉపయోగిస్తారు. రజనీగందా, పాన్ పరాగ్‌లో సన్నగా పొడిగా చేసిన పొగాకు లేదా పొగాకు సారంతో వీటిని వినియోగిస్తారు. ఇక ఖైనీలో మాత్రం తడి లేదా సన్నగా కత్తిరించిన పొగాకు ఆకులు వాడతారు. పొగాకులో ముఖ్యంగా నికోటిన్ ఉంటుంది. ఇది మత్తు కలిగిస్తుంది. దీంతో త్వరగా ఈ వ్యసనానికి బానిసలవుతారు.సున్నంఖైనీ, రజనీగందా తయారీలో సున్నం (కాల్షియం హైడ్రాక్సైడ్) విస్తృతంగా వినియోగిస్తారు. ఇది పొగాకులోని నికోటిన్‌ను విడుదల చేయడంలో సహాయపడుతుంది. దీని వల్ల వినియోగదారునికి త్వ రగా మత్తు కలుగుతుంది. వీటిని తరచూ తీసుకోవడం వల్ల నోటిలోని శ్లేష్మ పొరలను దెబ్బ తింటాయి. దీర్ఘకాల వినియోగం కారణంగా.. నోటి క్యాన్సర్‌కు దారి తీస్తుందని పలు అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.తమలపాకుపాన్ పరాగ్, రజనీగందాలో తమలపాకు సారం లేదా వాటి పొడిని ఉపయోగిస్తారు. ఇది సాంప్రదాయ పాన్ రుచిని అందిస్తుంది. ఇక తామలపాకు ఆల్కలాయిడ్స్ కలిగి ఉంటుంది. ఇవి మత్తును కూడా పెంచుతోంది.వక్క (సుపారి) ఈ ఉత్పత్తుల తయారీలో వక్కను వినియోగిస్తారు. వక్కను సన్నగా కత్తిరిస్తారు. లేదా పొడిగా ఉపయోగిస్తారు. వక్క ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఇది వ్యసనానికి దారి తీస్తుంది. తరచూ వక్కపొడిని వినియోగించడం వల్ల నోటి ఆరోగ్యానికి హాని కలుగుతోందని హెచ్చరిస్తున్నారు. ఇక మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు వినియోగం.. రుచి, సువాసనల కోసం.. లవంగం, యాలకులు, దాల్చిన చెక్క, జాపత్రి, కుంకుమపువ్వ వంటి సుగంధ ద్రవ్యాలు వినియోగిస్తారు.తీపి పదార్థాలురజనీగంద, పాన్ పరాగ్‌లో రుచి కోసం చక్కెర, గ్లూకోజ్ లేకుంటే.. కృత్రిమ స్వీటెనర్లు ఉపయోగిస్తారు. ఇక కొన్ని బ్రాండ్లు అయితే తేనె లేదా బెల్లం సారాన్ని వీటి కోసం వినియోగిస్తారు.మెంథాల్, ఇతర సుగంధ రసాయనాలుమెంథాల్ లేదా పిప్పరమింట్ సారం ఈ ఉత్పత్తుల తయారీలో వాడతారు. వీటి వల్ల చల్లని అనుభూతి వస్తుంది. మరికొన్ని సందర్భాల్లో సింథటిక్ సుగంధ రసాయనాలు (ఫ్లేవరింగ్ ఏజెంట్లు) ఉపయోగిస్తారు.కాటెకు (కత్తా) కాటెకు.. ఇది గోధుమ రంగు సారం, తమలపాకుతో కలిపి ఉపయోగిస్తారు. ఇది రుచితోపాటు దాని రంగును సైతం పెంచుతుంది.రసాయన సంరక్షకాలు, రంగులువాణిజ్య ఉత్పత్తులైన రజనీగంధా, పాన్ పరాగ్‌లో షెల్ఫ్ లైఫ్ పెంచడా నికి సోడియం బెంజోయేట్ వంటి వాటిని ఉపయోగిస్తారు. మాగ్నీషియం కార్బోనేట్ మరికొన్ని సందర్భాల్లో.. రజనీగంధ వంటి ఉత్పత్తులలో సున్నం తీవ్రత తగ్గించడానికి మాగ్నీషియం కార్బోనేట్ వంటి రసాయనాలు జోడిస్తారు. ఈ ఉత్పత్తిని నోటిలో ఉంచుకోవడాన్ని సౌకర్యవంతంగా చేస్తుంది. ఉత్పత్తుల వారీగా వివరణ ఇస్తే..రజనీగందాఇది ఒక ప్రముఖ పాన్ మసాలా బ్రాండ్. ఇది తీపి, సుగంధ రుచితో వస్తుంది.ఇందులో పొగాకు, వక్క, తామలపాకు సారం,చక్కెర, మెంథాల్, మసాలా దినుసులతోపాటు సున్నం ఉంటాయి. ఇది సాధారణంగా చిన్న ప్యాకెట్‌లలో లభిస్తుంది. నోటిలో ఉంచుకుని చప్పరించడం లేదా నవలడం కానీ చేస్తారు.పాన్ పరాగ్ఇది కూడా పొగాకు తక్కువగా ఉపయోగించి.. వక్క, కాటెకు, తామలపాకు, చక్కెర, యాలకులు, లవంగంతోపాటు కృత్రిమ సుగంధాలుంటాయి. ఇది సాంప్రదాయ పాన్ రుచిని అనుకరిస్తూ.. వినియోగదారులకు తేలికైన అనుభవాన్ని అందిస్తుంది.ఖైనీ ఖైనీ సాంప్రదాయకంగా తడి పొగాకు ఆకులతో తయారవుతుంది, ఇందులో సున్నం, కొన్నిసార్లు వక్క కలుపుతారు. ఇది సాధారణంగా చేతితో రుద్ది నోటిలో పెట్టుకుంటారు. కొన్ని ఆధునిక ఖైనీ ఉత్పత్తులలో మెంథాల్ లేదా సుగంధ ద్రవ్యాలు వినియోగిస్తారు. వీటిని తీసుకోవడం వల్ల ప్రమాదాలు.. ఈ ఉత్పత్తులలో పొగాకు, వక్క పోడి వినియోగం కారణంగా.. నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్‌తోపాటు ఇతర జీర్ణ సమస్యలకు దారి తీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ)హెచ్చరిస్తోంది. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులలో 90% పొగాకు వినియోగంతో ముడిపడి ఉన్నాయన్నది సుస్పష్టం.వ్యసనం నికోటిన్‌తోపాటు ఆరెకోలిన్ వంటి రసాయనాలు ఈ ఉత్పత్తులను అత్యంత వ్యసనకరంగా మారుస్తాయి. భారతదేశంలో దాదాపు 20-25% జనాభా తినే పొగాకు ఉత్పత్తులకు బానిసలయ్యారని ఓ అంచనా.నియంత్రణ భారతదేశంలో పొగాకు ఉత్పత్తులపై కఠిన నియమ నిబంధలున్నాయి. రజనీగందాతో పాటు పాన్ పరాగ్ వంటి బ్రాండ్లు హెచ్చరిక లేబుల్స్ కలిగి ఉండాలి. మరికొన్ని రాష్ట్రాలలో ఈ ఉత్పత్తుల విక్రయంపై నిషేధం సైతం ఉన్నాయి.చివరగా.. రజనీగందా, పాన్ పరాగ్, ఖైనీ వంటి ఉత్పత్తులు పొగాకు, సున్నం, వక్క, తామలపాకు, మసాలా దినుసులు, చక్కెరతోపాటు సుగంధ రసాయనాలతో తయారవుతాయి. ఈ పదార్థాలు రుచి, మత్తును కలిగిస్తాయి. ఇవి దీర్ఘకాల వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ ఉత్పత్తుల గురించి అవగాహన పెంచడం, ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించడం ద్వారా వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# జీలకర్రతో ఇన్ని లాభాలున్నాయా..?



ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. మన వంట గదిలో వుండే మసాలా దినుసులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగివున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జీలకర్ర వల్ల కలిగే ప్రయోజనాలు చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. కానీ, బరువు తగ్గాలనుకుంటే జీలకర్ర బెస్ట్ రెమిడీగా పనిచేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుంచి సులువుగా బయటపడొచ్చు. షుగర్ ఉన్నవారు జీలకర్రని తీసుకుంటే మంచిది. టైప్-2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు. జీలకర్రలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయటపడడానికి జీలకర్ర బాగా పని చేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల పేగు కండరాలు బలంగా మారతాయి. కొలెస్ట్రాల్ తగ్గించడానికి జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకోవడం వల్ల ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ కరిగి అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడడానికి అవుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీలకర్ర నీరు మధుమేహ రోగులకు ఔషధం లాంటిదని అంటారు. జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులే కాకుండా ఊబకాయం ఉన్నవారు కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ సమస్యని అడ్డుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. లివర్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి వాటి నుంచి దూరంగా ఉంచుతుంది. మంచి నిద్రని పొందాలంటే జీలకర్రను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టేటట్టు చూస్తుంది. దీంతో నిద్రలేమి సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. జీలకర్రలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి.

# వేసవిలో ఈ డ్రింక్ తీసుకుంటే ఎన్ని లాభాలో ?



ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యంపై ప్రజలలో విస్తృత అవగాహన పెరుగుతోంది. ప్రకృతి సిద్ధంగా లభించే ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు వంటి పదార్థాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. వాటిలో రాగి ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. రాగి నుంచి తయారయ్యే జావను ప్రతి రోజు తీసుకుంటే ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రాగిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల దృఢతను మెరుగుపరుస్తాయి. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలహీనత పెరగడం సహజం. అలాంటి సందర్భాల్లో రాగి జావ తీసుకోవడం వల్ల ఎముకలు బలపడుతాయి. ఇది పిల్లల నుంచి వృద్ధుల వరకూ అందరికీ అనుకూలంగా ఉంటుంది. రాగిలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ చక్కగా జరిగితే శరీరంలో శక్తి ఉత్సాహంగా ఉండటం సహజం. మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు రాగి జావ తాగడం వల్ల ఉపశమనం పొందుతారు. ఉదయాన్నే దీనిని తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సవ్యంగా సాగుతుంది.రాగిలో సహజంగా గ్లూటెన్ ఉండదు. అందువల్ల సెలియక్ వ్యాధి ఉన్నవారికి ఇది చాలా మంచిది. గ్లూటెన్ ను జీర్ణించలేని వారు ఇతర ధాన్యాలను తీసుకోలేరు. అటువంటి వారికి రాగి అనుకూలమైన ఎంపికగా నిలుస్తుంది. ఇది పొట్టపై ఒత్తిడి తక్కువగా ఉండేలా చేస్తుంది.రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో షుగర్ స్థాయులు స్థిరంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు ఈ జావను తాగడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది. తిన్న తర్వాత గ్లూకోజ్ ఉధృతి ఉండకుండా నెమ్మదిగా విడుదలవుతుంది. రాగిలో పాలీ ఫీనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గించడంలో సహకరిస్తాయి. మనసుకు ప్రశాంతతను అందిస్తాయి. రాగి జావలో మెగ్నీషియం కూడా ప్రాధాన్యం కలిగి ఉంది. ఇది రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వారు దీన్ని తాగితే ఆరోగ్య పరిరక్షణలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. ప్రతి రోజు ఉదయాన్నే రాగి జావ తీసుకుంటే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. ఎముకలు బలపడుతాయి, జీర్ణక్రియ మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికీ ఇది మంచిది. ఇది ప్రతి వయస్సులోని వారికీ ఆరోగ్యబలాన్ని ఇచ్చే శ్రేష్ఠమైన డ్రింక్.

# ఇది తాగితే శాశ్వత పరిష్కారం!



ఎసిడిటీ సమస్య నుంచి బయిటపడేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, ఎసిడిటీ సమస్య రాకుండా కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు కూడా కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత పరిష్కారం చూపుతాయని చెబుతున్నారు. మారిన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది ఎసిడిటీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఎసిడిటీ సమస్య ఉంటే బ్లోటింగ్, గొంతులో నొప్పి, ఛాతీలో నొప్పి, మంట వంటి ఇబ్బందులు వేధిస్తుంటాయి. ఎసిడిటీ సమస్య నుంచి బయిటపడేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, ఎసిడిటీ సమస్య రాకుండా కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు కూడా కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత పరిష్కారం చూపుతాయని చెబుతున్నారు. సబ్జా గింజలను రోజూ నీటిలో నానబెట్టి తాగితే అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు సబ్జా విత్తనాల నీటిని తాగడం వల్ల ఎన్నో రకాల పొట్ట సమస్యలనుంచి ఉపశమనం పొందవచ్చు. సబ్జా గింజల నీటిని తాగడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి కూడా సులభంగా విముక్తి కలుగుతుంది. అలాగే సబ్జా గింజల నీటిని తాగడం వల్ల వివిధ రకాల కారణాలవల్ల వస్తున్న అసిడిటీ సమస్యకి కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. సబ్జా గింజల్లో లభించే ఎన్నో రకాల అద్భుతమైన గుణాలు గ్యాస్టిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తాయి. ఒక గ్లాసు సబ్జా గింజల నీటిలో ఐరన్: 2.27 మి.గ్రా, మెగ్నీషియం: 31.55 మి.గ్రా, జింక్: 1.58 మి.గ్రా లభిస్తుంది. ఇదే కాకుండా సబ్జా గింజల నీటిని ఉదయాన్నే తాగితే శరీరానికి కాల్షియంతో పాటు కాల్షియం, భాస్వరం, మాంగనీస్, రాగి, పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తాయి. నానబెట్టిన సబ్జా నీటిని తాగడం వల్ల శరీరానికి విటమిన్ సి, ఫోలెట్ (విటమిన్ దీ9), విటమిన్ ఇ, విటమిన్ కె, కొన్ని దీ విటమిన్లు అందుతాయి.

# వీటిలో విటమిన్లు, ఖనిజాలు బోలెడు!



వేరుశనగలు చిన్నవిగా కనిపించినా అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో పుష్కలంగా ఉండే ప్రోటీన్, మంచి కొవ్వులు, విటమిన్లు శరీరానికి కావలసిన శక్తినిస్తాయి. చలికాలంలో కూడా వేడి కోసం, బరువు నియంత్రణ కోసం వేరుశనగలు హెల్తీ స్నాక్ లా పని చేస్తాయి. మనం తినే వాటిలో వేరుశనగలు కూడా చాలా ముఖ్యమైనవి. ఇవి చిన్నగున్నాగానీ, మన బాడీకి కావాల్సిన పోషకాలన్నీ ఇందులో ఉంటాయి. ఊర్లల్లో అయితే ఇవి బాగా దొరికేవి. ఇప్పుడు సిటీలల్లో కూడా చాలా మంది వీటిని హెల్తీ స్నాక్ లా తింటున్నారు. అంతేకాదు ఇవి మన ఆరోగ్యానికి కూడా చాలా మంచివి.వేరుశనగల్లో ప్రోటీన్ బాగా ఉంటుంది. మంచి కొవ్వులు, పీచు పదార్థం, విటమిన్లు, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ లాంటి ఖనిజాలు కూడా చాలా ఎక్కువ. ఇవన్నీ మన బాడీకి కావాల్సిన పోషకాలు. వీటి వల్ల మనకు మంచి ఎనర్జీ వస్తుంది. అంతేకాదు జబ్బులతో కూడా పోరాడే శక్తి పెరుగుతుంది.వేరుశనగల్లో మోనోశాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతాయి. ఈ కొవ్వుల వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది. ఇది వయోవృద్ధులకే కాక యువతకు కూడా మంచిది.చలికాలంలో వేరుశనగలు తినడం ద్వారా శరీరం వెచ్చగా మారుతుంది. ఎందుకంటే వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తాయి. ఇలా వేడి ఉత్పత్తి కావడం వల్ల చలి నుంచి రక్షణ లభిస్తుంది. శరీరంపై చలికాల ప్రభావం తక్కువగా ఉంటుంది. వేరుశనగలలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల బరువు నియంత్రణలో సహాయపడుతాయి. ఎక్కువసేపు ఆకలి అనిపించకుండా చేస్తాయి. దీని వల్ల అనవసరమైన తిండిని నివారించవచ్చు. దీనివల్ల బరువు పెరగడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. బరువు నియంత్రణ కోరుకునే వారికి ఇది ఉత్తమమైన ఆహారం. విటమిన్-ఇ, విటమిన్-బి6, నయాసిన్, ఫోలేట్ వంటి విటమిన్లు, మెగ్నీషియం, జింక్ లాంటి ఖనిజాలు వేరుశనగలలో ఉంటాయి. ఇవి చర్మానికి మంచిగా పని చేస్తాయి. నరాలు, ఎముకలు బలపడుతాయి. జీర్ణక్రియ కూడా మెరుగవుతుంది. రోజూ కొద్దిగా వేరుశనగలు తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శారీరక శ్రమ ఎక్కువగా ఉన్నప్పుడు లేదా పని బరువు ఎక్కువగా ఉన్నప్పుడు వేరుశనగలు తినడం శక్తిని అందిస్తుంది. మానసిక ఒత్తిడిని తట్టుకునేందుకు శక్తినిస్తాయి. వ్యాయామం చేసే వారికి ఇది మంచి శక్తివంతమైన ఆహారం. వేరుశనగలు చిన్నవి అయినా శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి నిత్యం ఆహారంలో భాగం చేస్తే ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# కివితో బోలెడన్ని బెనిఫిట్స్..!

కివీ ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పోషకాల గనిగా పిలుస్తారు. కివీ పండులో విటమిన్ సి, కె మరియు విటమిన్ ,పొటాషియం,ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. రెగ్యులర్‌గా కివీ పండు తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ప్రతి రోజూ ఒకటి తినటం వల్ల ఊహించని ప్రయోజనాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. కివీ పండులో విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం కంటెంట్ సమృద్ధిగా ఉంటాయి. దీని వలన ఎముకలు బలంగా ఉంటాయి. కవీ పండ్లలో విటమిన్ సి కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, ఇన్‌ఫెక్షన్ల నుండి పోరాడే శక్తి పెరుగుతుంది. పొటాషియం కంటెంట్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కివీ పండులో సమృద్ధిగా ఉంటాయి. దీన వలన రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. రోజుకు కనీసం 7 నుండి 8 గంటల నిద్ర ఎంతో అవసరం. కివీ పండలో సెరటోనిన్ హార్మోన్ ఉంటుంది. దీని వలన మంచి నిద్ర కలుగుతుంది. విటమిన్ సి కంటెంట్, యాంటీ ఆక్సిడెంట్లు కివీ పండులో సమృద్ధిగా ఉంటాయి. దీని వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటానికి సహాయపడుతుంది. కివీ పండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. కివీ పండ్లలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. కివీ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కివిలో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివీ పండులో సెరోటోనిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివీ పండు తినడం వల్ల నిద్ర నాణ్యత, నిద్ర వ్యవధి మెరుగుపడుతుంది.



బిజినెస్

# క్రమంగా దిగి వస్తున్న పసిడి, వెండి ధరలు..

అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది.అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్ధిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.

బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.





## కెనరా బ్యాంక్ ఉద్యోగులు భళా




ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఉద్యోగులు డిపాజిట్ల సమీకరణలో భళా అనిపించుకున్నారు. డిపాజిట్ల వృద్ధి లేమితో సతమతమవుతున్న కెనరా బ్యాంకు చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా కేవలం 10 వారాల్లోనే రూ.16,700 కోట్లు సమీకరించారు. బ్యాంకులో పనిచేసే 82,000 మంది సిబ్బంది ఈ క్యాంపెయిన్‌లో పాల్గొని నిధుల సమీకరణ చేశారు. 2024 జనవరి 26న ప్రారంభమైన ఈ క్యాంపెయిన్‌లో తమ ఉద్యోగులు ఎంతో అంకితభావంతో పని చేశారని కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సత్యనారాయణ రాజు తెలిపారు. కాసా లేదా రిటైల్ టర్మ్ డిపాజిట్ రూపంలో ఒక్కొక్కరూ రూ.10 లక్షలు తీసుకురావాలని కోరామన్నారు. కాసా బ్యాలెన్స్‌లలో కూడా స్థిరత్వం ఉన్నందున ఈ డ్రైవ్ మొత్తం వ్యాపారానికి సహాయపడిందని పేర్కొన్నారు. దీంతో కెనరా బ్యాంక్ బల్క్ డిపాజిట్లపై ఆధారపడటం కూడా తగ్గిందన్నారు.

## కిమ్స్ హాస్పిటల్స్ లాభం రూ 106 కోట్లు




కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్ హాస్పిటల్స్).. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.801 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.106 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.637 కోట్లుగా ఉండగా లాభం రూ.72 కోట్లుగా ఉంది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,067 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.415 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం అన్ని రకాలుగా బాగుందని, కేరళలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించటంతో పాటు వివిధ ప్రాంతాల్లో కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురావటం ఎంతగానో కలిసి వచ్చిందని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని థానేలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో బెంగళూరులో రెండు కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

# ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు!




భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, పరిస్థితి మెరుగుపడింది. విమానాశ్రయం మరోసారి కార్యకలాపాలతో సందడిగా మారింది. అయినప్పటికీ జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు విమానాలు మే 13 నుండి తిరిగి ప్రారంభమవుతాయని ఎయిర్ ఇండియా ట్వీట్ చేసింది.

# దేశమా.. ఐపీఎలా..?




భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం సమసిపోయాక ఐపీఎల్ 2025 పున?ఃప్రారంభ తేదీని ప్రకటించారు. మే 17 నుంచి క్యాష్ రిచ్ లీగ్ కొన్ని మార్పులతో కొనసాగుతుంది. మే 8న రద్దైన పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ మే 24కు షెడ్యూల్ కాగా.. కొన్ని మ్యాచ్‌ల వేదికల్లో మార్పులు జరిగాయి. లీగ్ మ్యాచ్‌ల వేదికలను ఖరారు చేసిన బీసీసీఐ.. ప్లే ఆఫ్స్ వేదికలను ప్రకటించాల్సి ఉంది. వారం వాయిదా అనంతరం క్యాష్ రిచ్ లీగ్ జూన్ 3న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. ఇదిలా ఉంటే, భారత్, పాక్ మధ్య యుద్ధం నేపథ్యంలో ఐపీఎల్ 2025లో ఆడే విదేశీ ప్లేయర్లంతా స్వదేశాలకు వెళ్లిపోయారు. లీగ్ పునఃప్రారంభం కానుండటంతో వారు తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులోకి వస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. చాలా మంది క్రికెటర్లు ఐపీఎల్‌లో తిరిగి పాల్గొనేందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, సౌతాఫ్రికాకు చెందిన క్రికెటర్లు ఇంకా డైలమాలో ఉన్నారు. ఐపీఎల్ తదుపరి మ్యాచ్‌లు జరుగబోయే తేదీల్లో ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్ల మధ్య వన్డే సిరీస్ షెడ్యూలై ఉంది. మే 29, జూన్ 1, 3 తేదీల్లో ఇరు జట్లు మూడు వన్డేలు ఆడనున్నాయి. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్లలో ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. ఇంగ్లండ్ ఆటగాళ్లలో జోస్ బట్లర్ (గుజరాత్), విల్ జాక్స్ (ముంబై), జేకబ్ బేతెల్ (ఆర్సీబీ), జోఫ్రా ఆర్చర్ (రాజస్థాన్), జేమీ ఓవర్టన్ (సీఎస్‌కే).. వెస్టిండీస్ ఆటగాళ్లలో ఫెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (గుజరాత్), రొమారియో షెపర్డ్ (ఆర్సీబీ), షమార్ జోసఫ్ (లక్నో) వేర్వేరు జట్ల తరఫున ఐపీఎల్‌లో ఆడుతున్నారు. ఐపీఎల్ తేదీలతో ఇంగ్లండ్, విండీస్ వన్డే సిరీస్ క్లాష్ కావడంతో వీరంతా ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. మరోవైపు ఐపీఎల్ ఫైనల్ ముగిసిన వారం రోజుల్లోనే ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్ల మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ జరగాల్సి ఉంది. ఈ కీలక మ్యాచ్ కోసం ఇరు జట్లను ఇవాళే? ప్రకటించారు. ఇరు జట్లలో మొత్తం 13 మంది ఆటగాళ్లు ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో పాల్గొంటున్నారు. ఐపీఎల్ తర్వాత వారం రోజుల వ్యవధే ఉండటంతో వీరు ఏ నిర్ణయం తీసుకుంటారో అని అంతా ఎదురుచూస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఐపీఎల్‌లో పాల్గొనే విషయాన్ని ఆటగాళ్లకే వదిలేయగా.. క్రికెట్ సౌతాఫ్రికా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

ఆసీస్ ఆటగాళ్లు..
పాట్ కమిన్స్ (ఎస్ఆర్‌హెచ్)
ట్రవిస్ హెడ్ (ఎస్ఆర్‌హెచ్)
జోష్ హాజిల్‌వుడ్ (ఆర్సీబీ)
జోస్ ఇంగ్లిస్ (పంజాబ్)
మిచెల్ స్టార్క్ (ఢిల్లీ)

సౌతాఫ్రికా ఆటగాళ్లు..
మార్క్రమ్ (లక్నో)
ఎంగిడి (ఆర్సీబీ)
స్టబ్స్ (ఢిల్లీ)
కార్బిన్ బాష్ (ముంబై ఇండియన్స్)
ర్యాన్ రికెల్టన్ (ముంబై ఇండియన్స్)
జన్సెన్ (పంజాబ్)
రబాడ (గుజరాత్)
ముల్డర్ (ఎస్ఆర్‌హెచ్)

పైన పేర్కొన్న ఆటగాళ్లలో కొందరు ప్లే ఆఫ్స్‌కు చేరుకునే అవకాశం లేని జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరి నుంచి ఎలాంటి ఇబ్బంది లేదు. ప్లే ఆఫ్స్ రేసులో ముందున్న జట్లకు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్, ముంబై, ఢిల్లీ) ప్రాతినిథ్యం వహిస్తున్న ఆటగాళ్లతో సమస్య వస్తుంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఎంపిక చేసిన సౌతాఫ్రికా జట్టులో ఏకంగా ఎడుగురు ఆటగాళ్లు ప్లే ఆఫ్స్ రేసులో ముందున్న జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. వీరంతా దేశమా.. ఐపీఎలా అని తలలు బాదుకుంటున్నారు.

**ఐపీఎల్ 2025లో ఆడుతున్న విదేశీ ఆటగాళ్ల జాబితా..**

టిమ్ డేవిడ్, ఫిల్ సాల్ట్, జేకబ్ బేతెల్, లియామ్ లివింగ్‌స్టోన్, రొమారియో షెపర్డ్, జోష్ హాజిల్‌వుడ్, లుంగి ఎంగిడి, నువాన్ తుషార,
డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, సామ్ కర్రన్, డెవాల్డ్ బ్రెవిస్, జేమీ ఓవర్టన్, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, మతీష పతిరణ
జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, ఆరోన్ హార్డీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కో జన్సెన్, మార్కస్ స్టోయినిస్, జేవియర్ బార్ట్‌లెట్
ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, క్వింటన్ డి కాక్, రోవ్‌మన్ పావెల్, రహ్మానుల్లా గుర్బాజ్, మోయిన్ అలీ, స్పెన్సర్ జాన్సన్, అన్రిచ్ నోర్జే
ట్రావిస్ హెడ్, పాట్ కమ్మిన్స్, హెన్రిచ్ క్లాసెన్, కమిందు మెండిస్, వియాన్ ముల్డర్, ఎషాన్ మలింగ
జోస్ బట్లర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రషీద్ ఖాన్, కరీం జనత్, దాసున్ షనక, గెరాల్డ్ కోయెట్జీ, కగిసో రబడ
ఫాఫ్ డుప్లెసిస్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, సెదిఖుల్లా అటల్, ట్రిస్టన్ స్టబ్స్, డొనొవన్ ఫెరియెరా, దుష్మంత చమీరా, మిచెల్ స్టార్క్
బెవాన్ జాకబ్స్, విల్ జాక్స్, మిచెల్ సాంట్నర్, కార్బిన్ బాష్, ర్యాన్ రికెల్టన్, రీస్ టాప్లే, ట్రెంట్ బౌల్ట్, ముజీబ్ రెహ్మాన్ఎయిడెన్ మార్క్రమ్, డేవిడ్ మిల్లర్, మిచెల్ మార్ష్, మాథ్యూ బ్రీట్జ్కీ, నికోలస్ పూరన్, షమార్ జోసఫ్షిమ్రోన్ హెట్‌మైర్, వనిందు హసరంగ, డ్రి ప్రిటోరియస్, మహీశ్ తీక్షణ, క్వేనా మఫాకా, ఫజల్‌హక్ ఫారూకీ, జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్

స్పోర్ట్స్

## వన్డే, టీ20 స్క్వాడ్‌లో చిచ్చరపిడుగు..
## బ్రూక్ కెప్టెన్సీకి విండీస్ పరీక్ష..!






ఇంగ్లండ్ జట్టు త్వరలోనే వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. మే నెలాఖరులో కరీబియన్ పర్యటన నేపథ్యంలో సెలెక్టర్లు మంగళవారం స్క్వాడ్‌ను ప్రకటించారు. హ్యారీ బ్రూక్ కెప్టెన్‌గా వన్డేలకు 16, టీ20లకు 15 మందితో కూడిన బృందం పేర్లను వెల్లడించారు. జోస్ బట్లర్ వారసుడిగా ఈమధ్యే పగ్గాలు అందుకున్న బ్రూక్‌కు ఇదే మొదటి సిరీస్. దాంతో, రెండు ఫార్మాట్లలో జట్టును విజేతగా నిలపాలని బ్రూక్ ఉవ్విళ్లూరుతున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్ ముంబై ఇండియన్స్ తరఫున చెలరేగుతున్న విల్ జాక్స్ దాదాపు ఏడాది తర్వాత టీ20లకు ఎంపికయ్యాడు. పేసర్ మాథ్యూ పాట్స్ రెండు సిరీస్‌ల స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. నిరుడు భారత పర్యటనలో తిప్పేసిన స్పిన్నర్ టామ్ హర్ట్లే రెండేళ్ల తర్వాత సెలెక్టర్ల నుంచి పిలుపు వచ్చింది. లియాం డాసన్, పేసర్ ల్యూక్ వుడ్‌లు కూడా ఏడాది విరామం తర్వాత టీ20 స్క్వాడ్‌కు ఎంపికయ్యారు.

ఇంగ్లండ్ వన్డే స్క్వాడ్ : హ్యారీ బ్రూక్(కెప్టెన్), జాకబ్ బెథెల్, బెన్ డకెట్, జోస్ బట్లర్, జో రూట్, జేమీ స్మిత్, బ్రైడన్ కార్సే, టామ్ హర్ట్లే, విల్ జాక్స్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమ్ ఓవర్టన్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, టామ్ బ్యాంటన్, ఆదిల్ రషీద్.

ఇంగ్లండ్ టీ20 స్క్వాడ్ : హ్యారీ బ్రూక్(కెప్టెన్), బెన్ డకెట్, ఫిల్ సాల్ట్, విల్ జాక్స్, జోస్ బట్లర్, రెహాన్ అహ్మద్, టామ్ బ్యాంటన్, జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, లియాం డాసన్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ల్యూక్ వుడ్.

**మే 29న తొలి వన్డే**

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన 12 మందిని విండీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు సెలెక్టర్లు. కానీ, పవర్ హిట్టర్ అయిన లివింగ్‌స్టోన్‌పై వేటు పడగా ఫిల్ సాల్ట్ టీ20ల్లో చోటు సాధించాడు. అయితే.. గాయంతో బాధ పడుతున్న సీనియర్ పేసర్ మార్క్ వుడ్‌ను పక్కనపెట్టారు. సిరీస్ విజయానికొస్తే.. మే 29న తొలి వన్డే జరుగనుంది. జూన్ 6న పొట్టి సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆతిథ్య వెస్టిండీస్‌ను ఢీ కొట్టనుంది

## లముంబైలో సెకండ్ లుక్ టెస్ట్..


# హెవీ మేకప్‌తో

# అల్లు అర్జున్ మల్టీపుల్ గెటప్స్


పుష్ప2 చిత్రంతో తన ఇమేజ్‌ని అమాంతం పెంచుకున్న అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీతో ఓ చిత్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అర్జున్ బర్త్ డే రోజు ఈ చిత్రాన్ని అధికారకంగా ప్రకటిస్తూ..చిత్ర బృందం ఒక వీడియో రిలీజ్ చేసింది. ఆ వీడియోతో ఈ చిత్రం ఏ స్థాయిలో నిర్మాణం జరుపుకుంటుందో మనకి అర్ధమవుతుంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మ అనే కాన్సెప్ట్ తో ఈ చిత్ర కథ ఉండబోతోందనే టాక్ నడుస్తుంది. అల్లు అర్జున్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పై అగ్ర నిర్మాత కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.జులై చివరి వారం లేదా ఆగస్టు ఫస్ట్ వీక్ లో షూట్ కి వెళ్లే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తుంది. పుష్ప సిరీస్ విజయం తరవాత ఆయనకు దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్‌ను తెచ్చిపెట్టగా, తాజా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే అల్లు అర్జున్ ముంబయిలోని మెహబూబ్ స్టూడియోలో లుక్ టెస్ట్ నిర్వహించారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రెండో లుక్ టెస్ట్ కూడా జరగనుంది. ఈ పరీక్ష కూడా ముంబయిలోనే నిర్వహించనున్నారు. ఈ టెస్ట్‌లో అల్లు అర్జున్ లుక్స్‌ని ప్రయోగాత్మకంగా పరిశీలించబోతున్నట్టు తెలుస్తుంది. ఒక లుక్‌లో హెవీ ప్రోస్తెటిక్స్ మేకప్ ఉపయోగించనున్నట్లు సమాచారం. పాత్రకు తగ్గట్టు భిన్నమైన మేకోవర్‌లను ప్రయత్నిస్తూ నటనకు కొత్త ఒరవడి ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ లుక్ టెస్ట్‌లు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అట్లీ చిత్రం కోసం అల్లు అర్జున్ మల్టిపుల్ గెటప్పులలో కనిపించబోతున్నట్లు జోరుగా ప్రచారం నడుస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రావల్సి ఉంది. అట్లీతో అల్లు అర్జున్ మొదటిసారి పనిచేయనుండటంతో ఇది అభిమానుల్లో పెద్ద అంచనాలు పెంచుతోంది. పార్లల్ యూనివర్స్ కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ చిత్రం హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని టాక్.



## సముద్ర అంచుల్లో అందాలతో సెగలు పుట్టిస్తున్న సాక్షి మాలిక్








## ప్రభాస్ స్పిరిట్..
## కల్కి బ్యూటీకి భారీ రెమ్యునరేషన్..!

రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం స్పిరిట్. యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్రంలో ప్రభాస్ తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించనున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్, ఆలియా భట్, రష్మికా మందన్నా సహా పలువురు తారల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఇంకా ఎవరూ ఫైనలేజ్ కాలేదు. అయితే తాజాగా వీరు కాకుండా మరో హీరోయిన్ పేరు నెట్టింట వైరలవుతోంది. బాలీవుడ్ భామ దీపికా పదుకొణెను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అయితే స్పిరిట్ కోసం భారీగా రెమ్యునరేషన్ తీసుకోనుందని టాక్ వినిపిస్తోంది. అధికారికంగా ధృవీకరించనప్పటికీ ఈ మూవీకి దాదాపు రూ.20 కోట్ల పారితోషికం తీసుకునే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా దీపికా రికార్డ్ క్రియేట్ చేయనుంది. కాగా..ఇప్పటికే దీపికా కల్కి 2898 ఏడీ మూవీలో కనిపించారు. గతంలో ప్రియాంక చోప్రా, అలియా భట్ కూడా భారీ పారితోషికం తీసుకోబోతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ ఫుల్ యాక్షన్–ప్యాక్డ్ కథగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ ఏడాదిలోనే 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను టీ సిరీస్ భూషణ్ కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా (సందీప్‌రెడ్డి వంగా సోదరుడు) భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై నిర్మించనున్నారు . వచ్చే ఏడాది చివర్లో స్పిరిట్లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

## సమంత కొత్త జర్నీ..
## సక్సెస్ అయినట్లేనా?

స్టార్ హీరోయిన్ సమంత కొత్త జర్నీ ప్రారంభించింది. ఇన్నాళు తన నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ..ఇప్పుడు నిర్మాతగా మారి మంచి సినిమాలను ప్రేక్షకులను అందించేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ స్థాపించి, 'శుభం' అనే సినిమాను నిర్మించింది. ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి రోజు మంచి టాక్ సంపాదించుకొని బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మూడు రోజుల్లో 5.25 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాకు పెట్టిన బడ్జెట్‌తో పోలిస్తే..ఇది మంచి నెంబరనే చెప్పాలి. ఓవరాల్‌గా ఈ చిత్రానికి రూ. 3.5 కోట్ల బడ్జెట్ అయినట్లు సమాచారం. రిలీజ్‌కి ముందే సమంత తనకున్న పలుబడితో టేబుల్ ప్రాఫిట్‌ని పొందినట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్, శాటిలైట్ హక్కులను మంచి రేటుకే అమ్మేసిందట. షూటింగ్‌కి ముందే 'జీ' సంస్థతో డీల్ కుదుర్చుకుందట సమంత. సినిమా మొత్తం ఓ సీరియల్ చుట్టు తిరుగుతుంది.. అది జీ టీవీలో ప్రసారం అయ్యే సీరియల్‌గా చూపిస్తామని 'బ్రాండింగ్'మాట్లాడుకున్నారట. ఆ తర్వాత అదే సంస్థ ఓటీటీ, శాటిలైట్ హక్కులను దక్కించుకుంది. నిజానికి ఇలాంటి చిన్న సినిమాకి రిలీజ్ ముందే బిజినెస్ జరగడం చాలా అరుదు. పెద్ద పెద్ద సినిమాలకే ఓటీటీ బిజినెస్ కావడం లేదు. సమంత ఉంది కాబట్టే.. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రిలీజ్‌కి ముందే సేల్ అయ్యాయి. ఇక రిలీజ్ తర్వాత మంచి టాక్ రావడం.. వసూళ్లు రోజు రోజుకి పెరగడంతో 'శుభం'తో సమంతకు మంచి లాభాలే వచ్చేశాయి. మొత్తానికి సమంత కొత్త జర్నీ లాభాలతోనే ప్రారంభం అయింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com